

2వ పేజీలో..

# ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన ఆర్డిఓ, డిసిపిలు

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 04, సెప్టెంబర్ 2025 16 పేజీలు



# నిఘా నీడలో.. నిమజ్జనం

జిల్లాలో 3,231 విగ్రహాల ఏర్పాటు
నిమజ్జనానికి రూట్ మ్యాప్ సిద్ధం చేసిన అధికారులు
చెరువులు, రిజర్వాయర్ల వద్ద పటిష్ట బందోబస్తు
నిమజ్జన స్థలాల్లో ఏర్పాట్లు పూర్తి



ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రులు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. విఘ్నాలు తొలగి చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి గావించాలని ప్రతి ఒక్కరూ విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నారు. తొమ్మిది రోజులుగా నిత్యం పూజా కార్యక్రమాలు చేపట్టారు. పలువురు దంపతులు పీటలపై కూర్చోగా వేద పండితులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేశారు. నేడు అనగా గురువారం 9వ రోజు కావడంతో పూజలు నిర్వహించి వినాయకుడికి ఉద్వాసన చెప్పి నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు సిద్ధమయ్యారు. ఈనెల 7న సంపూర్ణ చంద్రగ్రహణం ఉండడంతో వేద పండితులు

2లో..



జిల్లాలో 1500 మంది పోలీసులతో బందోబస్తు


2లో..

# మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా.. ఎదగాలి

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి
యాదాద్రి భువనగిరిలో ఇందిరా మహిళా శక్తి మోడల్ కేంద్రాలు ప్రారంభం

భువనగిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక స్వాలంబనగా దిశగా ఎదగాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇందిరా మహిళా శక్తి మోడల్ సమాచార సాంకేతిక కేంద్రాలను ప్రారంభించారు. ఈ కేంద్రాలను భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, శాసన సభ్యులు కుంభం అనీల్‌కుమార్ రెడ్డి తో కలసి ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఒకటి, మరొకటి భువనగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో డిజిటల్ సేవలందించే వ్యాపారవేత్తలుగా

# పత్తి, వరి కొనుగోలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

భువనగిరి, సెప్టెంబర్ 3ప్రభాతవార్త

పత్తి కొనుగోలు, వరి కొనుగోలుకు సంబంధించి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సంబంధిత మిల్లర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 113193 ఎకరాల్లో పత్తి సాగు చేయగా 90544 క్వింటలు దిగుబడి అంచనా వేయడం జరిగిందని,ఇందుకు తగ్గట్టు గా సజావుగా కొనుగోలు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పత్తి కొనుగోలు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 12 జిన్నింగ్ మిల్లులో నుంచి సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు ప్రారంభమవుతుందన్నారు.సీసీఐకి పత్తి


2లో..

## నిఘా నీడలో నిమజ్జనం

**(మొదటి పేజీ తరువాయి..)**

ముందుగానే నిమజ్జనం చేయాలని సూచించారు. దీంతో ఈనెల నాల్గవ తేదీన, ఆరవ తేదీన పెద్ద సంఖ్యలో విగ్రహాలను చెరువులు, రిజర్వాయర్లు, కెనాల్సు వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 5 శుక్రవారం కావడంతో నిమజ్జనం చేయరు. ఏడవ తేదీ సంపూర్ణ చంద్రగ్రహణం ఉండడంతో ఆ తర్వాత నిమజ్జనం చేయకూడదని వేద పండితులు నిర్ణయించారు. ఈ క్రమంలో అధికారులు కూడా ఆయా జిల్లాల స్థాయిలో నిమజ్జనంకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. నిఘా నీడలో నిమజ్జనం జరిగేలా, ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు, అపశృతి చోటు చేసుకోకుండా ఒకవైపు పోలీస్ శాఖ మరోవైపు విద్యుత్ శాఖ, జిల్లా కలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేశారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో 3231 వినాయక విగ్రహాలను ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 23 మండలాలు 475 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఐదు మున్సిపాలిటీల పరిధిలో కూడా పెద్ద ఎత్తున విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా పోలీస్ శాఖ అధికారులు పేర్కొన్నారు. జిల్లాలోని సూర్యాపేట, హుజూర్నగర్, కోదాడ, తిరుమలగిరి మున్సిపాలిటీలతోపాటు మండలాల పరిధిలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అగ్నిమాపక, నీటి పారుదల, రెవిన్యూ, మున్సిపల్, ఫిషరీస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నారు. నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే నిమజ్జనం చేయాలని పోలీసు అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. నిబంధనలను ఉల్లంఘించకుండా జాగ్రత్తగా నిమజ్జనం చేయాలని కోరారు. ముందుగానే పోలీస్ శాఖ అధికారులు గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విగ్రహాల తరలింపు గాను అన్ని ఉత్సవ కమిటీ సభ్యులతో చర్చించి రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. డీజే లు నిషేధించారు. కోలాటాలు, భజనలు, శాస్త్రీయ నృత్యాలు, సౌండ్ సిస్టం మాత్రమే అనుమతిస్తున్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో నిమజ్జనం సందర్భంగా 1500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నిమజ్జనం చేసే ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక నిగా ఉంచారు. ప్రధాన వీధుల్లోని నిఘా నేత్రాలు జిల్లా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేశారు. అక్కడనుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తారు. గజ ఈతగాళ్ళు, లైఫ్ జాకెట్లు, అత్యవసర సేవలకు కిక్ రెస్పాన్స్ బృందాలు సిద్ధంగా ఉంటున్నాయి. సూర్యాపేటలోని సద్దుల చెరువు, మూసి రిజర్వాయర్, కోదాడలోని పెద్ద చెరువు, మఠంపల్లిలోని కృష్ణా నది, చిల్లపల్లి మూసి బ్రిడ్జి, చింతలపాలెం లోని బుక్క మాదారం గుండెబోయిన గూడెం ప్రాంతాలలో పెద్ద విగ్రహాలు నిమజ్జనం చేసే అవకాశం ఉండడంతో ఆయా ప్రాంతాలలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూస్తున్నారు. చైన్ స్నాచర్స్, ఈ వ్ టీజర్స్ ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టారు. వీరిని అరికట్టేందుకు షీ టీమ్ లు, సి సి ఎస్ బృందాలు మఫ్టీలో విధులను నిర్వహించే విధంగా ఆదేశాలు జారీ చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎవరు కూడా నీటిలో పడిపోకుండా భారీ కేడ్స్ ఏర్పాటు చేశారు. నిమజ్జన ప్రాంతాల వద్ద వెలుతురు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. అంబులెన్స్లను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. నేరేడుచర్ల, పాలకవీడు ఘాట్ల వద్ద కూడా నిమజ్జనం జరిగే అవకాశం ఉండటంతో ఆ ప్రాంతాల్లో తగిన ఏర్పాట్లు చేశారు. అధికారులంతా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా వినాయక నిమజ్జనం ఈనెల 4, 6 తేదీలలో జరగనున్నందున ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు 8 మున్సిపాలిటీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలో ఆరు మున్సిపాలిటీల పరిధిలో వినాయక నిమజ్జనం జరగనుంది. అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేశారు.



## మహిళలు ఆర్థిక స్వావలంబనగా దిశగా ఎదగాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎదుగుతారని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షవంటి సేవలు ఈ కేంద్రాల ద్వారా లభిస్తాయని వివరించారు. మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు, గ్రామీణ కుటుంబాలకు డిజిటల్ సౌకర్యాలు అందుబాటులోనే లభించనున్నాయన్నారు. శాసన సభ్యులు కుంభం అనీల్కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆధార్, బిల్లుల చెల్లింపులు, ధ్రువపత్రాలు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు, బ్యాంకు సేవలు, బీమా, డిజిటల్ శిక్షణ, సూక్ష్మవ్యాపార సహాయం వంటి వందలాది సేవలు అందుబాటులోకి రావడం ఎంతో ఉపయుక్తమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా శక్తి భోజనశాల, సమాచార సాంకేతిక కేంద్రం, ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న జిల్లా సమాఖ్య భవనం ,ఇవన్నీ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు ఇచ్చే ప్రాధాన్యతను ప్రభుత్వం చాటుతోందని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు మాట్లాడుతూ, ప్రజలు ఈ కేంద్రాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. మహిళా శక్తి సభ్యులు వీటిని సక్రమంగా నడపాలని పిలుపునిచ్చారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు ప్రారంభించిన రెండు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను కురెల్ల నవిత, ఉడుగుల దివ్యలకు అప్పగించామని, వీరికి ప్రభుత్వ పథకాల కింద రుణాలు కూడా మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి శోభారాణి, రెవెన్యూ విభాగ అధికారి కృష్ణారెడ్డి, సమాచార కేంద్ర రాష్ట్రాధ్యక్షుడు విగ్నేష్ సోరణ మోహన్, రాష్ట్ర సమన్వయకర్త సునీల్ రెడ్డి, జిల్లా మేనేజర్ బుగ్గ శ్రీధర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి పాటు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి

**బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**
ప్రజలు ముఖ్యంగా యువత వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి డిసిపిలు అక్షాన్ష్ యాదవ్ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జనం కోసం ఏర్పాట్లు ను బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనం




సమయంలో డీజేలకు అనుమతులు లేవని తెలిపారు. యువకులు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలలో జరుపుకోవాలని అన్నారు. నిమజ్జన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీ మ్రనారాయణ, ఏసీపీ రాహుల్ రెడ్డి ట్రాఫిక్ డిసిపి మనోహర్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సీఐ ఎం ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అమ్ముకోవాలంటే ఆధార్ ప్రామాణికత అనేది తప్పనిసరి అని. పత్తి కొనుగోలు చెల్లింపులను ఆధార్ తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయడం జరుగుతుందని, జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి సరిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకునేలా అగ్నిమాపక శాఖ అధికారి విజిట్ చేసి సూచనలు చేయాలన్నారు. జిన్నింగ్ మిల్లులలో రైతులకు కనీస మౌలిక వసతులైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు జరిపేటప్పుడు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు. వానాకాలం (ఖరీఫ్) 202526 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వహించాలని,. జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చుడాలన్నారు. ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.. హమాలీ లను ముందస్తుగా ఎక్కువమందిని ఉంచాలన్నారు. రైస్ మిల్లర్లు దగ్గర కూడా హమాలీలను ఎక్కువగా పెంచాలన్నారు. ఈ సమావేశం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి అడిషనల్ డి సి పి లక్షి మ్ర నారాయణ, అగ్నిమాపక అధికారి మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి సబితా, సివిల్ సప్లై అధికారులు రోజా రాణి, హరికృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట రమణ, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణా, జిన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు

# రేపు గ్రామపాలన అధికారులకు నియామక పత్రాల జారీ



సిసిఎల్ఏ లోకేష్ కుమార్

**నియామక పత్రాల అందజేత ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**ఖమ్మం, సెప్టెంబర్03, ప్రభాతవార్త**
సెప్టెంబర్ 5వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లో జీపీఓలకు అందించే నియామక ఉత్తర్వు పత్రాల పంపిణీ పై చేయవలసిన ఏర్పాట్ల పై రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. గ్రామపాలనాధికారి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వు పత్రాలు అందించనున్నట్లు సిసిఎల్ఏ అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా అభ్యర్థుల హాజరుకు ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైదారాబాద్ మాదాపూర్లోని హెచ్ఐసీసీ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 307మందిని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకుంటారన్నారు. 6 ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి కార్యక్రమానికి తీసుకెళ్ళేందుకు భోజనం, వసతులు సమకూర్చినట్లు వివరించారు. 307 మంది గ్రామ పాలానాధికారులకు వారి సొంత మండలంలో కాకుండా ఇతర మండలాలలో నియమించేందుకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో కౌన్సిలింగ్ ద్వారా ఎంపికైన క్లస్టర్లకు ఉత్తర్వులు ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష లో డీఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస్ రావు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 03:**

మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన రేషన్ షాపును బుధవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రతి ఒక్క రేషన్ దారుడు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని ప్రతిఒక్క పేదలకు సన్న బియ్యం పంపిణీతో కడుపు నింపే ప్రయత్నం చేసిందన్నారు. అదేవిదంగా రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని అన్నారు. అనంతరం తిరుమలగిరి ప్రధాన సెంటర్లో తిరుమలగిరి యువకులు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పూజ అనంతరంమండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉండడంతో దాని మరమ్మతులకు నిధులు కేటాయించారు. పాఠశాల మరమ్మతు పనులు ఏ విధంగా కొన సాగుతున్నాయో పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్



రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు శాగం పెద్దిరెడ్డి, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి, శాగం రాఘవరెడ్డి, మత్స్య సహకార సంఘం చైర్మన్ పిట్టల కృష్ణ, సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్, ఆవుల నాసర్ రెడ్డి, నాగేంద్ల చిన్న భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నెమలి శ్రీధర్ రెడ్డి , కాసి మల్ల ప్రవీణ్ , కెలావత్ నగేష్ వల్లందాస్ వెంకటేశ్వర్లు మండల రేషన్ షాప్ డీలర్స్, చాంద్ భాషా శాగం గోపి తదితరులు ఉన్నారు

## ప్రతిభ కలిగిన క్రీడాకారులను తయారు చేయాలి: ఏంఈఓ శ్రీనివాస్

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 03:**



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు నాగార్జునసాగర్ నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వ్యాయామ ఉపాధ్యాయుల సన్నాక సమావేశం మండల విద్యాధికారి కే శ్రీనివాస్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ స్థాయి ఆటలలో మంచి ప్రతిభా కలిగిన క్రీడాకారులను తయారు చేయాలని తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి ఆటల పోటీల్లో ఎటువంటి పక్షపాత వైఖరి అవలంబించకుండా ప్రతిభ కలిగిన క్రీడాకారులను తయారు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ కన్వీనర్ గా నూతనంగా ఎంపికైన తిరుమల గిరి సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఆటల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి విమల మాట్లాడుతూ క్రీడాకారుల సెలక్షన్స్ లో నిష్పక్షపాతంగా సెలక్టర్లు వ్యవహరించాలని తెలిపారు ఇంకా ఈ సమావేశంలో మిర్యాలగూడ డివిజన్ మాజీ హెచ్ఎఫ్ సెక్రటరీ కోదుమూరు వెంకటరామిరెడ్డి మరియు మాజీ డివిజన్ ఎజిఎఫ్ సెక్రటరీ శ్రీమతి శోభారాణి మరియు నారాయణరెడ్డి యుగంధర్ రెడ్డి వెంకట్ రెడ్డి , కరుణాకర్ రెడ్డి శ్యామలాదేవి తదితర వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సాగర్ ప్రాజెక్టు ఈ ఈ గా సీతారాం పదవి బాధ్యతలు

**సాలువాతో ఘనంగా సన్మానించిన ప్రాజెక్టు సిబ్బంది**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 3**



నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా సీతారాం బుధవారము పదవి బాధ్యతలు చేపట్టారు, ఇప్పటివరకు నాగార్జునసాగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ నా మల్లికార్జున రావు, సూపరింటెంట్ ఇంజనీర్ గా పదోన్నతి పొంద దంతో ఇక్కడ ఈఈ పదవి ఖాళీగా ఉండడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మిర్యాలగూడ లో విధులు నిర్వహిస్తూ, బదిలీపై సాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా సీతారాం పదవి బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా సాగర్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, ఈ ఈ, సీతారాం కు సాలువాతో



ఘనంగా సన్మానించారు అనంతరం పూల బొకేతో స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఈ ఈ మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు పదవి బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషకరమని అన్నారు, బాధ్యతలు అప్పగించిన ఉన్నత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహాన్ని నివాళులు అర్పించిన మాజీ సీఎల్పీ నేత

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3:** అనుముల మండలం రామడుగు గ్రామ పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తండ్రి మందడి అంజిరెడ్డి అనా రోగ్యంతో మృతి చెందడం



తో నివాసంలో వారి పార్థివ దేహానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి బుధవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యు లకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు, నిమ్మల లక్ష్మారెడ్డి, కోటిరెడ్డి, జూపల్లి శ్రీనివాసులు, నకిరేకంటి సైదులు మాదిగ, చెరుపల్లి ముత్యాలు, చవ్వాకుల రాజు, ఒట్టికోటి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రసాద్ నాయక్, సైదిరెడ్డి, బిక్షం రెడ్డి, యాదయ్య, వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్3**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ జి టి మండల స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. బుధవారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం మరియు తాసిల్దార్ జంగాల కృష్ణయ్య ప్రారం



భించారు. ఈ ముఖ్యఅతిథిగా తహసిల్దార్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు పోటీలలో పాల్గొని శారీరక దృఢత్వాన్ని కలిగి చదువులో రాణించాలని ఆయన అన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడ ఉత్తమ నైపుణ్యము ప్రతిభ చూపాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ప్రతినిత్యం ఆటల పోటీలతో పాటు ప్రతినిత్యం వ్యాయామం విద్యార్థులు అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకన్న, గౌతమ్, పిడి నాగమణి, లచ్చయ్య, షరీఫ్ గిరి, నాగమణి, అశ్విని కుమార్, రవీందర్, సైదయ్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

*డిండి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త,*



కొంతమంది వ్యక్తులు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు గండి పోలీసులు బుధవారం ఉదయం ప్రతాప్ నగర్ గ్రామ శివారులో తనిఖీలు నిర్వహించగా అక్కడ ప్రతాప్ నగర్ వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశారు. వెంటనే వాటిని పోలీస్ స్టేషన్ తరలించి అతి డ్రైవర్ల పైన కేసు నమోదు చేశారు. ఇట్టి విధంగా అక్రమ ఇసుక రవాణా జరిపిన వారిపై కేసులు నమోదు చేసి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని డిండి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ బాలకృష్ణ హెచ్చరించారు.

## సాగర్ కు చేరిన బైక్ యాత్ర..

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 3 :**




గిన్నిస్ బుక్ లో చోటుకోసం ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం మీద యాత్ర చేస్తూ!!!బుధవారం నాగార్జునసాగర్!!!చేరు కున్నారు కర్ణాటకలోని బెంగళూర్ కు చెంది దివాకర్ రెడ్డి దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేం ద్రపాలిత ప్రాంతాలు సుమారు 806 జిల్లాల మీదుగా రెండేళ్ల పాటు రెండు లక్షల కిలోమీటర్ల యాత్రకు సిద్ధపడ్డాడు. 2023, నవంబర్ 1న బెంగుళూర్ లో ప్రారంభమై!!!నతన యాత్ర ఉత్తర భారతంలో పూర్తిగా దక్షి ణ భారత దేశంలోని కొన్ని ప్రాంతాలను 675 రోజుల్లో 18 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల మీదుగా 89 వేల కిలోమీటర్లు ప్రయాణించి!!!బుధవారం ఉదయం!!!నాగార్జునసాగర్ లోని హిల్ కాలనీకిచేరుకున్నారు!!!. ఒకే దేశంలో అత్యధిక దూరం ప్రయాణించిన వ్యక్తిగా చరిత్ర సృష్టించి గిన్నిస్ రికార్డు పొందాలన్నది తన ఆశయంగా చెప్పుకొచ్చారు.

## ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన ప్రాజెక్ట్ అధికారులు

**నాగార్జునసాగర్. ప్రభాతవార్త సెప్టెంబర్ 3** నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు



అధికారులు, బుధవారము హిల్ కాలనీ లో ఎమ్మెల్యే నివాసంలో సాగర్ ప్రాజెక్టు సూపరింటెంట్ ఇంజనీర్ మల్లికార్జునరావు, నూతనంగా ప్రాజెక్టు ఈఈ గా, పదవి బాధ్యతలు చేపట్టిన, సీతారాం, తో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, ని మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకేతో అందించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో నల్గొండ జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, కర్నాటి లింగారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ



**మునగాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** గ్రామపంచాయితీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్ కు పలు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు రాష్ట్ర లో కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేస్తామని చేయలేదన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అనేక హామీలను తమ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిందని అన్నారు.2025 జనవరిలో కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా నేరుగా ప్రభుత్వమే కార్మికులకు అకౌంట్లో వేతనాలు వేస్తామని చెప్పడం జరిగింది. అది ఇప్పటికీ సరిగా అమలుకు నోచుకోలేదన్నారు. పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని కారోబార్ బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ నాగార్జున, మామిడి వెంకన్న, కమిటీ సభ్యులు వి వెంకటేశ్వర్లు, పి నరసయ్య, ఎస్ రఘు, ఎం ముత్తయ్య, సాగర్, ఎస్ నాగరాజు, ఎం మరియమ్మ, విమల, కుమారి, డి రవి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

**నడిగూడెం, సెప్టెంబర్3, ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు నడిగూడెం మండల కన్వీనర్ మల్లెల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు అందక అప్పులు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాల చెల్లింపు విధానం చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. నెలవారీగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, జిపి వర్కర్స్ నడిగూడెం మండల అధ్యక్షులు షేక్ సుభాని, ఉపాధ్యక్షులు చిమట నాగరాజు, నాగభూషణం, గురవయ్య, వెంకటమ్మ ,ఉపేంద్ర, రామకృష్ణ ప్రజాసంఘాల నాయకులు ముసుకు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యుల పరామర్శ

**నడిగూడెం, సెప్టెంబర్3, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన గుండు పెద్ద లింగరాజు మృతి చెందడంతో బుధవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ నాయకులు అనంతుల ఆంజనేయులు గౌడ్ ,బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల గంగరాజు ,ఉద్యమకారులు దున్న ప్రవీణ్ , రఫీ ,మండల యూత్ నాయకులు మేకల వీరబాబు ,మైనార్టీ నాయకులు గౌస్మియా ,ఎస్.కె జలీల్ , గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్ ,పార్టీ నాయకులు డాక్టర్ సైదులు ,ఉదయ భాస్కర్ ,బడుగుల వెంకటేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మొద్దుల చెరువు లో గుర్తుతెలియని శవం లభ్యం

**మునగాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మొద్దుల చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సుమారు 30-35 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం మునగాల మండలం మొద్దులచెరువు స్టేజ్ వద్ద గల చెరువు లో పడి తేలినట్లు తెలిపారు.శరీరం పై బ్లాక్ బ్రౌన్ కలర్ ఫుల్ షర్ట్ దానిపై బ్లూ అద్దు, నిలువు గీతలు ఉన్నాయన్నారు. లోపల గ్రీన్ కలర్ టీ షర్ట్ కలిగి ఉన్నాడని,మీడియం పర్సనాల్టీ, 5.3 ఎత్తు కలడని తెలిపారు. కుడి చేతికి తాయిత్త కట్టి ఉన్నట్లు, సుంతి చేసి, చిన్న గడ్డం ఉందన్నారు . ఆచూకీ తెలిసిన వారు మునగాల ఎస్సై 8712686048, మునగాల సీఐ 8712686011 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

## కూలీల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**



మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో బుధవారం సిపిఎం ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించారు. మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వికలాంగులు, నడవలేని వృద్ధుల ఇంటికి వెళ్లి పింఛన్లు ఇవ్వాలని కోరారు.కొందరు వికలాంగులు, వృద్ధులు కార్యాలయా లకువచ్చి పింఛన్లు తీసుకోవాలంటే ఇబ్బంది కలుగుతుందన్నారు. సంవత్సర కాలంగా ఉపాధి కూలీలకు వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు.ఈ కార్యక్రమంలోశాఖ కార్యదర్శి రేంటల శ్రీను,వేముల రాములు, జానమ్మ, అన్నపూర్ణ నాగమ్మ, ఈరమ్మ,సీత, ఎల్లమ్మ, తిరుపతమ్మ, చందన, వెంకన్న, రాములు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**తుర్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవా**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి కార్యదర్శి వి. మాధవి లత ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిషేధము ,వికలాంగుల హక్కులు దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, బాలల ఆధార్ ఎన్రోల్మెంట్ ప్రక్రియ, మానవ అక్రమ రవాణా, మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఫోక్సో, బాలల అక్రమ రవాణా అంశాలపై లఘు చిత్రాలను విద్యార్థిని, విద్యార్థులకు చూపించారు. వసతుల లేమి పై తగిన సూచనలు చేసి మెరుగుపరిచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బొమ్మలరామారం, తుర్కపల్లి మండలంలోని బాలల సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి నిర్వహణకై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ న్యాయ సహాయ న్యాయవాది గంధం నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు




## విజేతలకు బహుమతులు ప్రధానం

**నడిగూడెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు బహుమతులను ప్రధానం చేశారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి గేమ్స్ ఇంచార్జి సరళ దేవి మండలంలోని వివిధ పాఠశాలల పీడీలు నాగేశ్వరరావు మధు సునీత నవీన్ సుశీల మరియు పిఈటిలు సుధా నాగయ్య సిఆర్పిలు రామారావు గురుస్వామి గోవర్ధన్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అక్షపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శివాజి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

**మునగాల, సెప్టెంబర్ 3 ,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ని శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,విగ్రహదాత వల్లోజు వెంకటకృష్ణా జానకి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని అన్నారు.వినాయక చవితి వేడుకలు సమిష్టిగా నిర్వహించే విధంగా శివాజీ యూత్ పేరుతో పాల్గొనటం అభినందనీయం అన్నారు. పండుగలను ప్రతి ఒక్కరు గౌరవప్రదంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గంధం సైదులు, దండి పుల్లయ్య, అనంతుల. సత్యం, గిరి, కుందూరు. వీరభద్రం, తాటికొండ. గోపి కృష్ణ ,తుముల.మల్లికార్జున్ యూత్ కాంగ్రెస్ నాయకులు పసుపులేటి గోపి, కుందురు. సీతారాములు, వెంకట్రామ నరసయ్య, కాసర్ల వెంకట్, తాటికొండ సురేష్, కుందూరు కాశేశ్వరరావు, పత్తిపాటి గోపి, కుందూరు విజయ్, దండి మురళి,గంధం మహేష్, తన్నీరు ఉపేందర్, అఖిల్,కాసర్ల భరత్, మధు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తరగతులు ప్రారంభం

**నడిగూడెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 9, పది, తరగతులకు సెప్టెంబర్ 1న ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. డిసెంబర్ వరకు 120 రోజులపాటు ప్రత్యేక తరగతులు నిర్వహించే విధంగా కార్యాచరణ ప్రణాళికతో జిల్లా విద్యాశాఖ ముందుకెళ్తుంది.ఈ మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయడంతో ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల 20 నిమిషాల నుంచి,5.20 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించేలా టైం టేబుల్ రూపొందించుకున్నారు.ప్రతిరోజు ఒక సబ్జెక్టు చొప్పున ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. డిసెంబర్ నెల చివరివరకు ప్రత్యేక తరగతులను పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించి ఆ తర్వాత పరీక్షలకు సిద్ధం చేయనున్నారు. జిల్లాలో 229 ఉన్నత పాఠశాలల్లో 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణతో లబ్ధి చేకూరుతుంది. మెరుగైన ఫలితాలు సాధించేందుకు గాను ఈ సంవత్సరం ముందు నుండే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. మంచి ఫలితాలతో జిల్లాను ఈ విద్యా సంవత్సరం అగ్రభాగాన నిలిపే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# రైతుల యూరియా సమస్యను తీర్చాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త :*

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యను పరిష్కరించే లా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ కార్యా లయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో సూపరిండెంట్ కి అందజేశారు. ఈ సందర్భం గా ఏ ఐ కె ఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యు లు కొప్పోజు సూర్యనారా యణ, ఏఐకే ఎస్ రాష్ట్ర నాయకులు పల్లె వెంకట్ రెడ్డి లు మాట్లాడు తూ రాష్ట్రంలో యూరియా కొరత వల్ల సాగర్ ఆయ కట్టు కింద వరి నాట్లు వేసి నెల దాటిన యూరియా లేక వరి నార్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే యూరియాను యుద్ధ ప్రాతిపది కన రాష్ట్ర ప్రభుత్వం అందించా లని కోరారు. గత వేసంగిలో ప్రభుత్వం కొన్నటు వంటి ధాన్యానికి ఐకెపి బోనస్ రూపా యలు రైతుల ఖాతాలలో ఈనా టికీ జమ చేయలేదని వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశా రు. కేంద్ర ప్రభుత్వము పత్తిపై 11!! సుంకాన్ని రద్దు చేయాలని కోరారు. ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కింటా పత్తికి 10 వేల 75 రూపా యలు జీతభత్యాల మద్దతు ధర



ను ప్రకటించడం తో పాటు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. 2014 నుండి రైతు ఆత్మహత్యల వల్ల ప్రభా వితమైన కుటుంబాలకు ప్రత 25 లక్షల పరిహారం, పిల్లలకు విద్యా సహాయం మరణించి న రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయా లన్నారు. మహాత్మా గాంధీ జాతీ య ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుల పని మరియు ఆరు వందల వేతనంగా తప్పనిసరి చేయడం ఈ పథకాన్ని వ్యవసా య ఉత్పత్తులతో అనుసంధా నించి రైతుల ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవచ్చును రైతుల ఎరు వులు, పురుగు మందులు వ్యవ సాయం యంత్రాలు వంటి వాటి పై ఇన్పుట్ సబ్సిడి పై పన్ను భా రాల జిఎస్టి వెంటనే ఉపసంహా రించుకోవాలన్నారు. వరదలు, కరువు వంటి విపత్కర ప్రకృతి వైపరీత్యాలు కారణంగా సంభ వించిన భారీ నష్టాలకు పూర్తి న్యాయమై న పరిహారం అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా సమితి సభ్యులు జడ శ్రీనివాస్ , ఎల్లావుల రమేష్ రైతు సంఘం పట్టణ అధ్యక్ష కార్యద ర్శులు జక్కుల రమేష్ మామిడి నరసయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు దుగ్గి బ్రహ్మం, మండల రైతు సంఘం అధ్యక్షుడు పిన్నపురెడ్డి వెంకట రెడ్డి, రైతు సంఘం పట్టణ కార్య దర్శి పాశం వీరబాబు, రైతు సంఘం మండల అధ్యక్షులు పోనుగుపాటి వాసుదేవరావు, నాయకులు కల్వకొలను సుధాక ర్, చిన్నం వీరమల్లు, రేపాకుల వీరస్వామి, తుమ్మ కొమ్మ యోన, జక్కుల రమణ మామిడి వెంక య్య, చింత కాయల మల్లయ్య, శీలం వెంకన్న, పంగ వెంకటి, వట్టి కూటి నాగేశ్వరరావు, గణపారపు శ్రీను, ముసిని సాంబయ్య తదిత రులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల ధర్నా



*గరిడేపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన గరిడేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్, గ్రామపంచాయతీ వర్కర్స్ సంఘం అధ్యక్షులు కొండ సైదులు మాట్లాడుతూ ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయటం లేదని తెలిపారు. కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాల అందించాలని వారు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు అందించాలని వారు కోరారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని వేతనాలు పెంచాలని కోరారు. ఏ వస్తువుల ధరలైన సామాన్యునికి అందుబాటులో లేకుండా ఆకాశానందుతున్నాయని, కార్మికుల వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామపంచాయతీ కార్మికులకు కేవలం పదివేల రూపాయల వేతనాన్ని చెల్లించడం దారుణం అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈ.ఎస్.ఐ సౌకర్యం తో పాటు ప్రమాదంలో చనిపోతే వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 20 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలని వారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సైదులు, మహేష్, వీరబాబు, దోసపాటి రాజు, వెంకన్న, గోపాలకృష్ణ, బాలకృష్ణ, నరసయ్య, రామమ్మ, ముత్తయ్య, వీరయ్య, వెంకన్న, పరమేష్, మామిడి గోపి, శ్రవణ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు**

**ఎస్సై చలి కంటి నరేష్**

*గరిడేపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

:గరిడేపల్లి మండల పరిసర ప్రాంతాల్లో ఇటీవల దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ కోరారు. గత వారం రోజుల వ్యవధిలో గరిడేపల్లి మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో, హుజూర్నగర్ మండలంలోని గోపాలపురం, హుజూర్నగర్ పట్టణంలో దొంగతనాలు జరిగిన విషయం విధితమే. ప్రజలందరూ అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. దొంగతనాలు ప్రధానంగా తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్నాయని తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు 18 నుంచి 40 సంవత్సరాల వయసు వారు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్టు అనిపిస్తే వెంటనే 100 నెంబర్ కి ఫోన్ చేయాలని తెలిపారు. అనుమానిత వ్యక్తులు



కనిపిస్తే వారి వివరాలు, వాహనం నెంబరు వెంటనే పోలీసులకు తెలియచేయాలని సూచించారు. ఎవరైనా ఇల్లు విడిచి ఇతర ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే ముందు ఇంట్లో బంగారం, వెండి ఆభరణాలు, డబ్బులు ఉంచవద్దని, బ్యాంకులో భద్రపరచుకోవాలని ఎస్సై కోరారు. ప్రజలందరూ వీలైతే తమ ఇంటి భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలను నివారించుకునే అవకాశం ఉంటుందన్నారు. దాచేపల్లి మిర్యాలగూడ సూర్యాపేట ప్రాంతాల్లో కూడా దొంగలు తిరుగుతున్నట్లుగా సమాచారం ఉందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని అనుమానస్పద వ్యక్తులను గమనిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయని తెలిపారు. ఎవరైనా డీజే లు ఏర్పాటు చేస్తే సంబంధిత యజమానులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. వారిపై కేసు నమోదు చేసి చట్టాలు ఇచ్చే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భక్తులు శాంతిభద్రతలను కాపాడే విధంగా పోలీసులకు సహకరించాలని, ప్రజా ప్రతినిధులు కూడా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని ఎస్ఐ నరేష్ కోరారు. సంబంధిత వివరాల కోసం గరిడేపల్లి పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి



*నేరేడుచర్ల సెప్టెంబర్3 ప్రభాతవార్త*

ప్రకృతి పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని పీఎం శ్రీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డిలుఅన్నారు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారంవన మహోత్సవం లో సిజిఆర్ సూర్యాపేటసహకారంతో "తల్లి పేరున ఒక చెట్టు" లో భాగంగా మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణహితము, మానవాళి మనుగడకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను సంరక్షి ంచాలన్నారు, ఈ కార్యక్రమంలో సిజిఆర్ ప్రతినిధులు కత్తి కోటయ్య ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి అర్జున్, ఎన్ వి, వెంకట్ రెడ్డి భానుమతి బికోజి బాలు ఎం యాదగిరి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు

## కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
## జిల్లా పరిశ్రమల జిఎం సీతారాం



*పాలక వీడు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ టి సీతారాం అన్నారు, ఆయన బుధవారం పాలకవీడు మండలంరావిపహాడ్ గ్రామ పంచాయతి పరిధి లో నిడెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం మూడవ సున్నపు రాయి గని ఆవరణలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాస్ రాజు సి.జి.యం. ఎస్.నాగ మల్లేశ్వర రావ్ మైన్స్ జి.యం. కళ్యాణ చక్రవర్తి లతో కలసి వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ మనం రాబోయే తరాలు మనగడ సాగించాలంటే వాతావరణం లో కాలుష్యాన్ని తప్పని సరిగా అరికట్టాలని, అది కేవలం మొక్కలు నాటడం వల్లే సాధ్యం అని, నాటిన మొక్కలు పెద్ద చెట్లు గా ఎదిగే వరకు పూర్తీ స్థాయిలో రక్షి ంచుకుంటేనే మనం కాలుష్యాన్ని అరికట్టగలమని సూచించారు, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం తన అంచనాలను మించి వన సంరక్షణను పూర్తీ స్థాయిలో భాద్యతాయుతంగా నిర్వహించినదని, కర్మాగారం పరిసరాలన్నీ చెట్ల పచ్చదనంతో, ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి ఉండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సంస్థ వివిధ శాఖల అధిపతులు, సిబ్బంది, కార్మికులు డి.సి.యల్. స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొర్ను

## ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యం.

*ఆలేరు సెప్టెంబర్ 3 ప్రభాతవా*

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యమని, శేష జీవితాన్ని కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఎంఈఓ ఎర్ర లక్షి ్మ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర పురస్కార గ్రహీత, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు, హిందీ స్కూల్ అసిస్టెంట్ కొల్లూరి ఉషారాణి ఉద్యోగ విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ఉషారాణి, భర్త రాములు దంపతులను సహచర ఉపాధ్యాయులు, మిత్రులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. వారు చేసిన సేవలను కొనియాడారు. ముందుగా దంపతులను విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారామ్, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల హెచ్ఎం దాసరి మంజుల, టీ ఆర్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్, ఓయూ ప్రొఫెసర్ కందుల విజయ్ కుమార్, డీలర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, పి ఆర్ టీ యూ జిల్లా క్రీడా కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాస్, ఏం. సత్తయ్య, కే. ఉపేంద్రతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన కార్యక్రమానికి అనంతరాజుగౌడ్ విరాళం



మర్రిగూడ,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మర్రిగూడ మండలంలోని ఖుదాబక్షుపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో కమిటీ హాల్‌వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంవద్ద బుధవారం అంబేద్కర్ యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,మర్రిగూడ మాజీ ఎంపిపి అనంతరాజుగౌడ్ రూ.10,116 సహాయాన్ని అంబేద్కర్ యూత్‌ఫోర్స్ సభ్యులకు సిరాగోని నర్సింహ చేతులమీదుగా అందజేశారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు దండెం వెంకన్న, సిరిపంగి రాజు,మేతరి వికాస్,పోలె మహేష్,ఇస్కిల్ల కిరణ్,సిరిపంగి శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు..

చండూరు,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చండూరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం ఏకాదశిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు,గీతయజ్ఞం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఆర్యవైశ్యసంఘంఅధ్యక్షుడు తెలుకుంట్ల చంద్రశేఖర్ రాజకుమారి దంపతులు,కమిటీ సభ్యులు సముద్రాల వెంకన్న,గార్లపాటి వెంకన్న,గంగిశెట్టి మారయ్య,శ్రీనివాస్,దాచేపల్లి సంపత్,తాడిశెట్టి సంతోష్‌లతోపాటు వాసవి దేవాలయం కమిటి చైర్మన్ తెలుకుంట్ల జానయ్య,ఉత్సవకమిటీ సభ్యులు తడకమళ్ల శ్రీధర్,వాన రాంబాబు,సోమవరపు చంద్రుడు,తాడిశెట్టి వెంకన్న,తెలుకుంట్ల శ్రీనివాస్,కర్నాటి శ్రీనివాస్, ముంచుకొండ రామ్మూర్తి,తాడిశెట్టి శ్రీనివాస్,గీతాయజ్ఞసమితి సభ్యులు తాడిశెట్టి యాదయ్య,తెలుకుంట్ల శత్రయ్య,సోమా కృష్ణయ్య,తాడిశెట్టి సీతారాములు, కోమటి వీరేశం,నటువ కృష్ణారావు,అచ్చాలు,మహిళా సభ్యురాలు కృష్ణలీల,సత్యవతి,రాధిక,ఉమారాణి,అశ్విని,శ్రీదేవి, సునీత, శోభారాణి, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చండూరు,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):

చండూరు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ 39 కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్,మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ లింగస్వామి,అజయ్,రజనీకాంత్,మార్కెట్ కమిటి డైరెక్టర్లు,నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## వినాయకునికి వెంకటరామ్‌రెడ్డి ప్రత్యేక పూజలు

చండూరు రూరల్,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):



చండూరు మండలంలోని పుల్లెంల గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకటరామ్‌రెడ్డి బుధవారం సందర్శించి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి,మురళి మనోహర్‌రెడ్డి,గుండెబోయిన దిలీప్ మానసలు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,కమిటీ సభ్యులు ముక్కముల రాజు,కొంతం కిరణ్‌రెడ్డి,ముక్కాముల సైదులు,నకిరేకంటి రాజు,నకిరేకంటి రాకేష్,మహేష్,,రాకేష్,సరేష్,నరేష్,బోయపల్లి విష్ణు,నకిరేకంటి వెంకట్ తేజ్,ముక్కాముల సురేష్,బోయపల్లి మణి,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి



మునుగోడు సెప్టెంబర్ 03 ప్రభాత వార్త

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ యుగంధర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు పెరుమాళ్ళ రాజు మాట్లాడుతూ – "కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని అన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల 5వ తేదీన జీతాలు చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించి కార్మికులకు సంవత్సరానికి రెండు సార్లు దుస్తులు, సబ్బులు, బూట్లు లాంటి అవసరమైన వస్తువులు పంపిణీ చేయాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎర్ర గొని లింగయ్య,రెడ్డి మల్ల యాదగిరి, కొండోజు సత్యనారాయణ, నందిపాటి జలంధర్, ఎర్ర అరుణ, కొప్పోలు లింగయ్య, సంపూర్ణ, పావని, పెద్దమ్మ, అండాలు గోసుకొండ నరసింహ, గోవర్ధన్, సింగపంగ సాయిలు, అండాలు, గోపమ్మ, వెంకటమ్మ తదితర గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి..



చింతపల్లి,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):

వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని డిఎంహెచ్ఓ డా.పుట్ల శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ ,విటినగర్ పల్లెదవాఖానాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి,గర్భిణీ స్త్రీల వివరాలు,హైరిస్క్ కేసుల డేటా,ఫీవర్ సర్వే,ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించారు. డెంగ్యూ,మలేరియా కోసం అందుబాటులో ఉన్న ఆర్‌డిటి కిట్ల నిల్వలను పరిశీలించారు.వాక్సిన్ సెషన్‌ను పరిశీలించి,రిజిస్టర్లను తనిఖీ చేశారు.సెషన్‌కు హాజరైన లబ్దిదారులతో మాట్లాడి,వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు,అనంతరం అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి అందుతున్న సేవలపై ఆరా తీశారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా సబ్ సెంటర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి,దేవరకొండ డా.కళ్యాణ చక్రవర్తి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వంశికృష్ణ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జెబి కాలనీలో మహాగణపతిని దర్శించుకున్న సిఐ నవీన్‌కుమార్

కొండమల్లేపల్లి,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జెబి విల్లాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో మహాగణపతిని బుధవారం సిఐ నవీన్‌కుమార్ ఎస్ఐ అజ్మీర రమేష్‌తోకలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అన్నారు.మండప నిర్వాహకులు నిమజ్జనం పూర్తయ్యేవరకు అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చెట్లపల్లి శ్రీనివాస్,బూరుగు హరిప్రసాద్,ఊరె నరేష్,నామిని దేవేందర్ స్వామి,కల్లు రాజేందర్‌రెడ్డి,గౌరు వెంకటేశ్వర్లు,దొడ్డి కృష్ణయ్య,దొడ్డి విద్యాసాగర్,రాఘవులు,కమిటీ సభ్యులు,కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు డివిజన్ వార్త

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిపై తప్పుడు ప్రచారం సరికాదు...

చండూరు,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై మొదటగా మట్లాడింది మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని,అలాంటిది ఆయన ఇప్పుడు కాళేశ్వరంలో అవినీతి జరగలేదని మాట్లాడినట్లు తప్పుడు వార్తను సృష్టించి ,సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం సరికాదని కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును ప్రజలకోసం కాకుండా కమీషన్లకోసమే బిఆర్ఎస్ నాయకులు నిర్మించారని అసెంబ్లీసాక్షిగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారని అన్నారు.సోషల్ మీడియాలో ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తే సహించేదిలేదని అన్నారు.తప్పుడు వార్తలను ఖండిస్తున్నామన్నారు.

## అన్నప్రసాద వితరణ



చండూరు,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):

చండూరు మున్సిపల్ కేంద్రంలోగల సత్య హరీష్‌చంద్రనగర్ 1వ వార్డులో నవయుగ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంవద్ద మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ దంపతులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.కార్యక్రమానికి మున్సిపల్ ప్రజలు,కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి విచ్చేసి,గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని,అన్ని దానాల్లోకెల్ల గొప్పది అన్నదానమని అన్నారు.ప్రతి సంవత్సరం ఇదేవిదంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి కాసాల జనార్ధన్‌రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి,జిల్లా పార్టీ నాయకులు అనంతర్రెడ్డి యాదగిరి,బోడ ఆంజనేయులు,తడకమళ్ల శ్రీధర్,పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్,ఆవుల అశోక్‌యాదవ్,కల్లెట్ల శంకర్,దోటి నరేష్,దోటి నవీన్,నవయుగ యూత్‌సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నాంపల్లి,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):

నాంపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక బుధవారం నిర్వహించారు.అధ్యక్షుడిగా రేవల్లి యాదయ్య,ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా బూడిద యాదగిరి,కొత్తగొల్ల వెంకటయ్య,సహాయ కార్యదర్శులుగా వదాను యాదయ్య,కొమ్ము కొండలు,కోశాధికారిగాకామనబోయిన ఈశ్వరయ్యలను ఎన్నికయ్యారు. కమిటి సభ్యులుగా దోటి నరసింహ,గడ్డం వెంకటేశ్వర్లు,జిలకర యాదయ్య,ఎల్ల దశరథలతోపాటు మరో పదిమంది సభ్యులను నూతన కమిటిలో ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ,ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికవర్గం అంతా పోరాటాలకు సిద్ధంకావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.లేబర్‌కార్డుల,ఇండ్ల నిర్మాణం సందర్భంగా వస్తున్న సమస్యలను అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారంకోసం ఉద్యమించాలన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

చిట్యాల మున్సిపాలిటీలోని పదవ వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో బుధవారం ఆ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొబ్బల శివశంకర్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగలు యువకుల మధ్య సోదర భావాన్ని నెలకొల్పుతాయన్నారు. సామరస్య వాతావరణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని యువకులంతా నిర్వహించు కోవాలని ఆయన సూచించారు. అనంతరం యువజన సంఘం ప్రతినిధులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్



మెండె సైదులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్, యువశక్తి సంఘం ప్రెసిడెంట్ సిలివేరు పరమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి వెంకన్న, నాయకులు సిలివేరు శేఖర్, బులుగూరి సైదులురి పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## అట్టహాసంగా స్కూల్ గేమ్స్ ప్రారంభం



**కట్టంగూర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త,** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు అండర్14 ,17 విభాగాలు బాలికలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో ఈ రోజు ఉదయం ప్రారంభమైనాయి. తొలుత మండల విద్యాధికారి అంబటి అంజయ్య, ఎంపీడీవో పెరుమళ్ళ జ్ఞానప్రకాష్ రావుతో కలిసి ప్రారంభించారు. రెండు రోజులు పాటు జరిగే ఈ క్రీడా పోటీలలో మొదటి రోజు బాలికలకు రెండో రోజు బాలురకు నిర్వహిస్తారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడలో రాణించాలని క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు చదువులో కూడా ఉత్సాహంగా పాల్గొనే విధంగా విద్యార్థులు తయారవుతారని ఇక్కడ గెలుపొందిన విద్యార్థులను నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనడానికి పంపిస్తారని పేర్కొన్నారు. మండలంలోని జిల్లా పరిషత్, కేజీబీవీ, గురుకుల పాఠశాల బాలికలు కబడ్డీ,కోకో ,వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం గెలుపొందిన గెలుపొం దిన బాలికలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ వారి సహకారంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ లయన్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డిపల్లి సాగర్, శంభు లింగారెడ్డి, బసవోజు వినోద్ కుమార్, మంగదుడ్ల శ్రీనివాస్ లచే బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్డిఓ టి శ్రీనివాస్ నియోజకవర్గ ఎస్ డి ఓ. ఎన్ శేఖర్ రెడ్డి పిటిలు సిహెచ్ పుల్లయ్య, మాణిక్యం, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల బలోపేతానికి వినూత్న యత్నం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 3**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లల పట్ల సమాజంలో గౌర వాన్ని పెంచడంతో పాటు ఆ పాఠశాలల ప్రాముఖ్యతని సమాజానికి తెలియ జేయాలని ఎప్పటికప్పుడు వినూత్న కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు హిమజ పలువురికి ఆదర్శనీయంగా నిలుస్తున్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యలభ్యసిస్తున్న విద్యార్థులు ఈ మధ్య నిర్వహించిన ఎఫ్ ఏ వన్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కనబరిచినందుకు అభినందనలు తెలుపుతూ ప్రతి క్లాసులో కూడా మంచి మార్కులు అదేవిధంగా మంచి ఉత్తీర్ణత శాతం ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించి ఖిఖిమీ గడపకు మీ ప్రధానోపాధ్యాయులుఖిఖి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను మంచి చదువు కోసం ప్రోత్సహిస్తున్నందుకు గాను వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించడంతో పాటు చుట్టుపక్కల వారికి కూడా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు విద్య బోధన విషయాలపై అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలోని ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు నిర్వహించిన ఎఫ్ ఏ వన్ పరీక్షలలోమంచి మార్కులు మరియు మంచి హాజరు శాతం సంపాదించిన విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాతో



సత్కరించి , స్వీట్స్ పంపిణీ చేశారు. అదే విధంగా వారి ఇంటి పక్కన ఉండే చుట్టుపక్కల వారికి కూడా చదువు ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో నే విద్యార్థులు చేర్పించాలని, చక్కటి నాణ్యమైన విద్య కు కొలమానాలు ప్రభుత్వ పాఠశాలలని తెలియజేశారు .ప్రతి తరగతిలో ప్రథమ స్థానం మరియు మంచి హాజరు సాధించిన పిల్లల గురించి వారి యొక్క చదువు గురించి ,వారు పాఠశాలకు హాజరు అయిన విధానం గురించి గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సమీర్ కుమార్, నాగార్జున, శైలజ ,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ యూత్ ఆధ్వర్యంలో నవరోత్సవాల్లో పాల్గొన్న బోళ్ల వెంకట్ రెడ్డి

**ప్రభాత వార్త కేతేపల్లి సెప్టెంబర్ 3**



కేతపల్లి మండలంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరోత్స వాలలో భాగంగా ఈరోజు ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్ డిసిఎం ఎస్ చైర్మన్ బోళ్ల రెడ్డి,గణేష్ నవరాసలో పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి వల్ల యూత్ అందరూ ఒక దగ్గర ఉండి పరస్పర సంబంధాలు కలిగి ఉండడం వల్ల టీం వర్క్ అనేది నేర్చుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవడానికి ఇలాంటి ఉత్సవాలు సహకరిస్తాయని సంస్కృతిక సాంప్రదాయాలు ఇలాగే కాపాడుకోవాలని తెలియజేశారు, అనంతరం వారు ముత్యాలమ్మ గుడి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, వారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ముత్యాలమ్మ గుడి కమిటీ సభ్యులు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, గణేష్ యూత్ కమిటీ సభ్యులు,రాచకొండ రమేష్, వేణు,రాంబాబు,సతీష్, కార్తీక్, వెంకట్ ,సోనీ, శివ,సభ్యులందరూ పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ రజిత

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 3**



నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన ఆరో వార్డు, నందు టీచర్స్ కాలనీలో వినాయ చవితి సందర్భంగా ఈరోజు చేస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పలు ఆరోవాడు, రెండో వార్డు, తొమ్మిదవవార్డు, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు మట్టిపల్లి కవిత వీరేందర్, కౌన్సిలర్ పోతుల సునిత రవీందర్, చౌగోని అఖిల లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవ రెడ్డి, షాలువాతో కాలనీ వాసులు సత్కరించారు, తదనంతరం కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు,అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఎస్ఎల్ బిసి కాలనీలలో, కూడా వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది,




# సాయం అందించె.. స్నేహితం విరిసె

## బాల్యస్నేహితుల చేతుల మీదుగా సునీతకు రూ.50 వేల సహాయం



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :** ఆనందంలోనే కాదు... ఆపదలోనూ తాము తోడుంటామని నిరూపించారు బాల్యస్నేహితులు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన సునీతకు, బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామానికి చెందిన కాసగోని కిషన్ గౌడ్‌ని కొన్ని సంవత్సరాల క్రితం వివాహం చేసుకుంది. కూలీ పనులతో జీవనం సాగిస్తున్నారు. కొంతకాలంగా ఆమె భర్త కిషన్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. దీంతో కుటుంబ పెద్దను కోల్పోయిన సునీత ముగ్గురు చిన్నారులకు ఆధారం లేకపోవడంతో మరింత కుంగుబాటుకు గురైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆమె బాల్యస్నేహితులు సునీతకు చేయూత అందించాలని నిర్ణయించారు. ఈమేరకు 200607లో జడ్పీహెచ్ఎస్ చిన్నకాపర్తి పాఠశాలలో పదో తరగతి చదివిన సహచరులంతా కలిసి తలా కొంత నగదు జమచేసి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా బాల్యస్నేహితులు బండారు లింగారెడ్డి, రవి, మహేష్, సురేష్, లింగస్వామి, గణేష్, నరసింహ, రమేష్, అశోక్, కుమార్, మైపాల్ రెడ్డి, సంతోష, స్వాతి, అనిత, అర్చన, సంధ్య, హేమలత పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగించి..విజయాలివ్వు విఘ్నేశా

## విఘ్నాల నివారణకు శాస్త్రోక్తంగా గణపతి హోమం



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 03 :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో యంగ్ వింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథ మండపం వద్ద బుధవారం గణపతి హోమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు నున్న కృష్ణమోహనాచార్యులు శాస్త్రోక్తంగా పూజలు, మహా గణపతి హోమం నిర్వహించారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ పల్లపు బుద్ధుడు-భార్గవి దంపతులతో పాటు పలువురు దంపతులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బుద్ధుడు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరిపై విఘ్నేశ్వరుడి ఆశీస్సులు కురవాలని, సమయానికి పంటలు పండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లపు రామకృష్ణ, బోయ సైదులు, మహేష్, అనంతుల మల్లేష్, అవిశెట్టి మల్లేష్, మట్టిపల్లి పురుషోత్తం, వినోద్, ఉడుగు శంకర్, జన్నపల రాము, అనంతల శంకరయ్య, జనగాం స్వామి, పల్లపు శివ, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## పెరిక గోపాల్, రాజారత్నం ఆశయాలను కొనసాగించాలి...

### మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 3 :** డీసీసీ మాజీ అధ్యక్షులు పెరిక గోపాల్, మాజీ ఎమ్మెల్యే పెరిక రాజరత్నం కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్ అన్నారు. పెరిక గోపాల్, రాజారత్నం 23 వ వర్ధంతి సందర్భంగా ప్రకాశం బజార్ లో వారి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నల్లగొండ అభివృద్ధి ప్రదాతలు దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి నల్గొండ వాస్తవ్యులు నల్గొండ ప్రజలకు సుపరిచితులన్నారు. వీరి కుటుంబం దళిత బహుజన మైనార్టీల అభివృద్ధి కి భవిష్యత్తు కు నాంది పలికిన కుటుంబ మన్నారు. పెరిక గోపాల్ ప్రకాశం బజార్ ను నిర్మాణానికి కృషి చేసి నల్గొండ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్య కమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు , దళిత సంఘాల నాయకులు , బీసీ సంఘ నాయకులు , మైనారిటీ నాయకులు , యువజన సంఘ నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పెరిక



గోపాల్ కుమారులు పెరిక ఉమా మహేశ్వర్ రాజ్, పెరిక కరణ్ జయ రాజ్, పెరిక వినాయక రాజ్ తో పాటు కత్తుల జగన్ కుమార్, కత్తుల తులసి దాస్, ఇరిగి ప్రసాద్, కందుల లక్ష్మయ్య, చింత శివరామ క్రిష్ణ, కొప్పుల ఆశోక్, రజీయుద్దీన్, చింత ముత్యాలరావు, వంగూరి లక్ష్మయ్య, రాజు, జయరాజ్, భోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస రెడ్డి, మునాస వెంకన్న, కత్తుల కోటి, ఖయ్యూమ్ భేగ్, అభిమన్యు శ్రీనువాస్, దుబ్బ అశోక్ సుందర్, దుబ్బ రూప, పెరిక వెంకటేశ్వరు, దుడుకు లక్ష్మినారాయణ, పడిదల నవీన్ కుమార్, ముంతాజ్ అలీ, కట్టెల శివ, షేక్ యూసుఫ్, పాల్గొన్నారు.

## దైవచింతనతో అలవర్చుకోవాలి

### బద్దం సుధీర్



**సెప్టెంబర్3 ప్రభాతవార్త తిప్పర్తి** దైవచింతనతో ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ అన్నారు వినాయకుడి విగ్రహాలను దర్శించుకున్న యూత్ కాంగ్రెస్ పార్టీ తిప్పర్తి మండల అధ్యక్షులు బద్దం సుధీర్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయ కులు.. తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి గారి సహకారంతో... శ్రీశ్రీశ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తిప్పర్తి మండల కేంద్రంలో తిప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలోగల ఎస్సీ కాలనీ, రామాలయం విధి, సైదిబాయి గుడెం, తిప్పలమ్మ గూడెం, సతిరెడ్డి డొంక, నూకలవారి గూడెం, బీసీ కాలనీ, తిప్పర్తి సెంటర్ మరియు వివిధ కాలనీలలోని వినాయక విగ్రహాలను దర్శించికొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఒక్కొక్క విగ్రహానికి పదివేల రూపాయలు చొప్పున ఇవ్వనైనది ఈ కార్యక్రమంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి మాజీ సర్పంచ్ గుండ సత్యనారాయణ, జాకటి మోష, రొట్టెల రమేష్ , మాజీ ఎంపీటీసీలు పల్లె ఎల్లయ్య, కిన్నెర అంజి, మాజీ వార్డ్ మెంబర్ వంగూరి గిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిములం ప్రశాంత్, నల్పారాజు శ్రీను, తండు సతీష్ గౌడ్, గుండెబోయిన సైదులు,బద్దం సైదులు, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, నూకల వెంకన్న, జగన్ రెడ్డి, వంగూరి కిరణ్, లవిశెట్టి లక్ష్మణ్, రాగి బాలు, తుమ్మల నాగరాజు, తండు సైదులు గౌడ్, కిన్నెర రవి, నూకల వెంకన్న, నూకల సందీప్, నూకల నాగరాజు, నూకల అశోక్, పల్లె సంతోష్, వంగూరి జనయ్య, లీదీ గౌస్, ఏశబోయిన పర్శరం, మెడబోయిన శివ, శివ , విజ్ఞాన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాత కీలకం

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 3:**

నేరాలను నియంత్రించడానికి, ప్రజల భద్రతను మెరుగుపరచడానికి సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని నల్గొండ టూ టౌన్ సీఐ రాఘవరావు అన్నారు. నల్లగొండ మండల పరిధిలోని రెడ్డి కాలని గ్రామంలో స్థానిక ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభోత్సవ కార్యక్రమం లో నల్గొండ టూ టౌన్ సీఐ రాఘవరావు, నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ లో భాగంగా సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడంలో, నేరస్తులను గుర్తించడంలో ఎంతగానో ఉపయోగపడతాయిని అన్నారు. కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో నేరాలు తక్కువగా జరుగుతాయని, ఒకవేళ జరిగినా నిందితులను పట్టుకోవడం సులభమవుతుందన్నారు. సీసీ కెమెరాలు వల్ల అనేక నేరాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ కూడా తమ ఇళ్ల వద్ద, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు



ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలి, ప్రతి ఒక్కరూ భాగస్వాములైతే, మన గ్రామాన్ని మరింత సురక్షితమైన ప్రదేశంగా మార్చుకోవచ్చని, సీసీ కెమెరాల ప్రాముఖ్యతను, వాటి వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ఈ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు ఎలుక శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ అనూషకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వీపీఓ ఏఎస్సై లాజర్ , కానిస్టేబుళ్ల తిరుమలేష్, జానకి రాములు, ప్రజలు హాజరయ్యారు.

## ముగిసిన స్కూల్ గేమ్స్ సెలక్షన్స్



**డిండి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త,** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ ఐ. గొప్య నాయక్ అన్నారు. బుధవారం స్థానిక తెలంగాణ ఆదర్శ పాఠశాల గుండ్లపల్లి నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాల బాలికల కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో క్రీడల సెలక్షన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విద్యార్థులను ఉద్దేశించి చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థులకు అత్యంత అవసరమని సూచించారు. క్రీడల్లో మన మండల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి, స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ జిహెచ్ఎం గీతాంజలి మేడం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు వి.. యాదయ్య, పి. ఇద్దయ్య, వి. శ్రీనయ్య, డాక్టర్. శ్రీనివాస్, మోడల్ స్కూల్ పిడి రవి, నవనీత, గురుకుల పిడి జ్యోతి, కేజీబీవీ పిడి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల గణనాథుల వద్ద పూజలు

*కట్టంగూర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త,*

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా వాడవాడల వెలసిన వినాక మండపాలను గడనాధుని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తు న్నారు. పూజా కార్యక్రమాలలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని కలిమెర రోడ్డులో ప్రతిష్టించిన వినాయకుని మండపం వద్ద నిమ్మనగోటి రమేష్ కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులకు వినాయక నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.






## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు ..

### శోభా యాత్ర ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 3 :** జిల్లా పోలీస్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం గణనాధుని నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో గణేష్ శోభాయాత్ర శాంతియుతంగా కులమతాలకు అతీతంగా సోదరభావంతో ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. శోభా యాత్రకు పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందనీ తెలిపారు. జిల్లా ప్రజలు, యువత పోలీసుల సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బి డీఎస్పీ మల్లారెడ్డి నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏఓ శ్రీనివాసులు, సిఐలు రాఘవ రావు, రాము, రాజశేఖర్ రెడ్డి, మహా లక్ష్మయ్య, కరుణాకర్, ఆర్ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీను, నరసింహ, ఎస్ఐలు ఎర్ర సైదులు, సైదా బాబు, రాజీవ్, సాయిరాం, డిపిఓ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

*నల్గొండ రూరల్ సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామపంచాయతీ మూడవ వార్డులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా గ్రామంలోని భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాద తీర్థములు స్వీకరించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. సర్వవిఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని పూజించడంతో సౌఖ్యాలు కలుగుతాయని అన్నారు. గణనాథుడి కృపతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని వారి యందు భగవంతుడి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్ బాబా మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ హుండీ ఆదాయం 11,38,210

*నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్3*

మండలంలోని ఇండ్ల కోటయ్య గూడెం గ్రామ పంచాయతీలోని ప్రముఖ దేవాలయమైన కోట మైసమ్మ ఉండి ఆదాయము బుధవారం లెక్కించారు. 170 రోజులకు గాను మార్చి 29 నుండి రెండవ తారీకు వరకు కోట మైసమ్మ హుండీ లెక్కించగాఆదాయం మొత్తం రూపాయలు.11,38,210 వచ్చింది. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ దేవదాయ శాఖ నల్లగొండ కే భాస్కర్, చైర్మన్ ఆంజనేయులు, దేవాలయ ఈవో నవీన్ కుమార్, విటల్ దేవాలయ సిబ్బంది, పూజారులు, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై చేస్తున్న కుట్రలను తిప్పి కొడతాం



రామన్నపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవా

తెలంగాణ సాధించి పెట్టిన తెలంగాణ ప్రదాత కెసిఆర్ పై ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రధాన ప్రతిపక్షంగా తాము నిరసన వ్యక్తం చేస్తే పోలీసులతో అణగదొక్కి పోలీసుల రాజ్యాన్ని సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లనే పాలన గాడి తప్పిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బి.ఆర్.ఎస్ పార్టీ ధీటుగా ఎదుర్కొంటుందని, అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే వేల కోట్ల దోచుకున్న కాంగ్రెస్ నాయకులపై సిబిఐ ఎంక్వైరీ చేపియాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో పోలీసుల రాజ్యంలో రైతన్నలు తల్లడిల్లి పోతున్నారని, నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా పంట పెట్టుబడి సాయం అందించకుండా సకాలంలో ఎరువులు అందించకుండా రైతులను ముప్పు తుప్పలు పెడుతున్నారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రులు ఎలాంటి అవగాహన లేకుండా తలా ఒక మాట మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కేంద్రంలో మోడీ ఇద్దరు తోడు దొంగలేనని, స్థానికంగా కాంగ్రెస్ ఏజెంట్ల వ్యవహరించే అధికారులకు ఊచలు లెక్కపెట్టేలా చేస్తామని చిరుమర్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, ఎండి ఆమేర్, మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, బందెల యాదయ్య, జిల్లా నాయకులు మేడబోయిన బలరాం, బద్దులు రమేష్, సాగర్ రెడ్డి ,పట్టణ కార్యదర్శి జంగిలి నరసింహ, మిర్యాల మల్లేశం, లవణం రాము, బొడ్డు అల్లయ్య, ఆవుల నరేందర్, జెట్టి శివప్రసాద్, సుధాకర్ రెడ్డి, రామిని లక్ష్మణ్ ,ఎండి ఆజాద్, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, చినపాక రమేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు పున్న వెంకటేశం ధరణి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో యూరియా కొరతను నివారించాలి

రామన్నపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త చాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా కొరత విషయంలో కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ దోబూచులాడుతున్నాయని అన్నారు. అనేక మంది రైతులు రోజుల తరబడి వేచి చూసినా యూరియా అందడం లేదని, దీనికి గల కారణాలను వెతికి సమస్యను నివారించాలని అన్నారు. బీజేపీ ఎంపీ లు మాట్లాడుతూ ఉక్రెయిన్, రష్యా యుద్ధం మూలంగా చైనా యూరియా ఆపిందని అంటూ హాస్యాస్పదంగా పొంతన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. రైతాంగానికి సరిపడా యూరియా అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందని, అది సక్రమంగా రైతుల వరకు చేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రామన్నపేట మండలంలో గత 20 రోజులుగా యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,



యూరియా సప్లై పై సమగ్ర విచారణ నిర్వహించాలని పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో యూరియా కొరతను నివారించకుంటే సిపిఎం ఆధ్వర్యంలో రైతాంగాన్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి,బోయిని ఆనంద్,కందుల హనుమతు,జంపాల అండాలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట, సెప్టెంబర్ 03ప్రభాతవార్త

ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష సూచించారు బుధవారం జరిగిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ పరిష్కార మార్గం చూపే విధంగా రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు కక్షి దారులకు అవగాహన కల్పించాలని సూచించారు . పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయం తో పని చేయాలని, లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి



కక్షి దారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్, రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట, వలిగొండ, అడ్డగుడూరు ఎస్ఐ లు నాగరాజు, యుగేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

### రెవిన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్

భువనగిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు.బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగాజీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.యాదాద్రి భువనగిరి జిల్లా కి సంబందించి 153 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని,ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దూడల మధు గౌడ్ అన్నారు. మండలంలోని జైనపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి రూ.24 వేల చెక్కును ఆ గ్రామానికి చెందిన ఎలిజర్ల శ్యామల కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దూడల మధు గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి, మొరిగాడి బాల నరసింహ్మ గౌడ్, గంగరి పోశయ్య, బెజ్జంకి సురేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, బత్తుల జహంగీర్, ఉగ్గి నరసింహులు, దూడల లింగం గౌడ్, పొట్ట మహేష్, నకిర్త మహేష్, దబ్బటి రవి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కిరాణం అసోసియేషన్ నూతన కార్యవర్గం

మోత్కూర్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త





కిరాణం అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని స్థానిక ఆర్యవైశ్య భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా గౌరు సత్యనారాయణ, అధ్యక్షునిగా సోమ సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం మోహన్ రెడ్డి, కోశాధికారిగా బుక్క కమలాకర్, ఉపాధ్యక్షులుగా సోమ సందీప్, బుంగపట్ల కృష్ణ, పూల పెద్దిరాజు, సహాయ కార్యదర్శులుగా దుస్స శ్రీను, బొల్లెపల్లి సీతయ్య ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా గౌరు చంద్రశేఖర్, గౌరు శ్రీనివాస్, మాశెట్టి లక్షి ్మనారాయణ, కార్యవర్గ సభ్యులుగా బుర్ర రమేష్, మంచె కుమార్, బీసు సతీష్, బండారు కోటి, దామెర సురేష్, బీసు సోమయ్య, సోమ హరికృష్ణ, దేవాసు మహదేవ్, గౌరు ప్రకాష్, మాశెట్టి వెంకన్న ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని, సభ్యుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మాటల ప్రభుత్వం తప్ప చేత ల ప్రభుత్వం కాదు

మో త్కూర్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతుల్లో నిరూపించడం లేదని ప్రభుత్వం ఏర్పడి 18 మాసాలు కావస్తున్న నేటికీ కొత్త పెన్షన్ గాని పెన్షన్లు పెంచి ఇవ్వడం గానీ చేయలేదని మోత్కూరు మండల బిజెపి అధ్యక్షుడు గుడే మధుసూదన్ యాదవ్ విమర్శించారు. బుధ వారం మోత్కూర్ లో విలేక రులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో మండల కార్యాలయాల్లో మున్సిపాలిటీలలో పెన్షన్ల కోసం వృద్ధులు వికలాంగులు దివ్యాంగులు పెన్షన్లు కోసం అప్లై చేసుకోవడానికి సైట్లు కూడా ఓపెన్ కావడం లేదని చాలామంది అప్లై చేసుకుని పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కొత్త పెన్షన్ మంజూరు చేస్తామని పెన్షన్లు కూడా పెంచుతామని ఇచ్చిన మాటను అమలు చేయకుండా మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేసి పాత పెన్షన్ కూడా పెంచి వాళ్ళని ఆయన డిమాండ్ చేశారు

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు అండగా ఉండాలి

**ట్రై కార్ మాజీ చైర్మన్ రాం చందర్ నాయక్.**

త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు వారికి బారాస అండగా ఉండాలని ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేయటంలో భాగంగా బుధవారం మండలంలోని బొర్రాయిపాలెం, రాజేంద్రనగర్, లోక్య తండా గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కొరకు ప్రజా భాగస్వామ్యంతో ప్రజా ఉద్యమాలు చేపట్టాలని, పార్టీ క్యాడర్లో ఆత్మస్థైర్యాన్ని నింపి స్థానిక సంస్థల ఎన్నికలకు



వారిని సన్నద్ధం చేయాలన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అడహాక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి, పార్టీ మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు, బైరం కృష్ణ, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు కాంతారావు, తాజా మాజీ సర్పంచులు హనుమంత్ నాయక్, సేవా నాయక్, చందు నాయక్, నగిరి శ్రీనివాస్, కత్తి వెంకటేశ్వర్లు, మోలాలి తదితరులున్నారు.

## సొంత నిధులతో అభివృద్ధి పనులు

**28 వార్డు ఇంచార్జ్ గంగుల బిక్షంయాదవ్**

మిర్యాలగూడ. సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

సొంత నిధులతో వార్డులో అభివృద్ధి పనులు చేసి చిత్త శుద్ధి చాటుతున్నాడు పట్టణంలోని 28వ వార్డు టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గంగుల బిక్షం యాదవ్. ఇటీవలే రూ. 10 వేల వ్యయంతో రోడ్ల పై గుంతలు పూడ్చిన బిక్షం బుధవారం రూ. 15వేల ఖర్చుతో డ్రైనేజీ కాల్వల్లో డ్రైన్ పైపులు ఏర్పాటు చేసి మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాడు. వర్షకాలం లో నీరు నిల్వ చేరి దోమలు విస్తరిస్తున్నాయని, మురుగు నీరు నిల్వ చేరకుండా సొంత సొమ్ముతో డ్రైన్ పైప్ ఏర్పాటు చేసిన బిక్షం ఉమామహేశ్వరి యాదవ్ లను స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



సందర్భంగా బిక్షం యాదవ్ మాట్లాడుతూ వార్డు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ముందు ముందు మరిన్ని సేవలు అందించేలా ప్రజలు సహకరించాలని కోరారు.

## నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని

**మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్**



మిర్యాలగూడ. సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్ అన్నారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం కొండపై కొలువు దీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల వరసిద్ధి వినాయకుని ఆలయంలో చత్రపతి శివాజీ యూత్ కమిటీ 18వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలు వేద పండితులు రాధాకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించారు. బుధవారం సీఐ పి ఎన్ డి ప్రసాద్.ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎస్సై లక్ష్మయ్య, ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ. పంచాయతీ కార్యదర్శి గాయత్రి లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుమ్మడెల్లి చిన్న సోమయ్య దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 600 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోలిశెట్టి వీరయ్య, లింగంపల్లి రవి, నాగాటి సుధీర్ బాబు, లింగంపల్లి లక్ష్మణ్, గుమ్మడెల్లి భరత్, కుర్ర రామస్వామి, గ్రామ పెద్దలు చిమట పెద్ద మదర్, గుమ్మడెల్లి పెద్ద సోమయ్య, ఉప్పుతల్ల మహేష్, కుర్ర వెంకన్న, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

త్రిపురారం. ప్రభాతవార్త:

మనిషి జీవితం చాలా విలువైనదని, దానిని జాగ్రత్తగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మద్యం సేవించడం వల్ల జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై క్రైగూ రి నరేష్ తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షి తంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. అతివేగంతో పాటు, అపసవ్య దిశలో వాహనాలు నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని పోలీసు వారి సూచనలు పాటించి వాహనదారులు తమ వాహనాలకు సరైన ధృవ పత్రాలను అందుబాటులో పెట్టు కోవాలన్నారు. వాహన చోదకులు విధిగా శిరస్త్రానం ద రించి ప్రమాదాల బారిన పడకుండా



కాపాడుకోవాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులే బాధ్యత వహించాలన్నారు. మద్యం, మత్తుపానాలు సేవించి వాహనాలు నడపకుండా పోలీసులు కల్పిస్తున్న అవగాహనలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులున్నారు.

## యూరియా కోసం రాస్తారోకో నిర్వహించిన తుంగతుర్తి మండల రైతాంగం

తుంగతుర్తి. సెప్టెంబర్ 3. (ప్రభాత వార్త )

మండలంలోని వివిధ గ్రామాల రైతులు యూరియా కోసం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. గత వారం రోజులుగా యూరియా కోసం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం సొసైటీ ,అలాగే మిగతా దుకాణాల చుట్టూ తిరుగుతున్నామని ఒక్క యూరియా బస్తా కూడా లభ్యం కావడం లేదని రైతుల ఆరోపించారు. వరిచేలు యూరియా వేసే దశకు చేరుకున్నాయని ప్రస్తుతరణంలో యూరియా వేయకుంటే పంట దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా వచ్చేంతవరకు యూరియా ఇచ్చేంతవరకు కదిలేది లేదని రైతులు భీష్మించి కూర్చున్నారు. స్థానిక పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన లాభం లేకపోయింది .వ్యవసాయ శాఖ ఏ డి ఏ రావాలని తమకు సమాధానం చెప్పాలని రైతులు చెప్పడంతో పోలీసు లు ఏడీఏ రమేష్ బాబుతో మాట్లాడారు. కొంతసేపటి తర్వాత ధర్నా వద్దకు వచ్చిన వ్యవసాయ శాఖ ఏ డి ఏ రమేష్ బాబు రైతులతో మాట్లాడారు. సాయంత్రం వరకు యూరియా లోడ్ వస్తుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు సొసైటీలో పేర్లు నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. పేర్లు నమోదు చేసుకోవడానికి సొసైటీ వద్దకు చేరుకున్నారు. రైతులు పడుతున్న అవస్థలు గమనించి ఇకనైనా యూరియా ఇబ్బందులు లేకుండా చేయాలని తాము పనులు వదులుకొని దుకాణాల చుట్టూ తిరగడం వల్ల నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు స్వచ్ఛందంగా రాస్తారోకో నిర్వహించడం గమనార్హం.






## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్ యమని వాటి



పరిష్కారంలో అధికారులు సమన్వయంగా వ్యవహరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. ప్రతి బుధవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటితో కలిసి ఆయన పాల్గొని ప్రజల నుండి పలు సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులు బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలను సామాజిక బాధ్యతతో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని. సమస్యల పరిష్కారంలో అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ కుమార్. ఎంపీడీవో శేషగిరి శర్మ. వివిధ శాఖలఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దైద నాగయ్య సేవలు అభినందనీయం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:

సుదీర్ఘకాలం రెవిన్యూ శాఖలో వివిధ హోదాల్లో సేవలందించిన దైద నాగయ్య సేవలు అభినందనీయమని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల కాలంలో హైదరాబాదులోని సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ దైద నాగయ్య



సేవలకు గుర్తింపుగా అవార్డు అందించిన సందర్భంగా ఆయనను సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తహశీ ల్దార్ గా ప్రజలకు రెవెన్యూ సేవలు చేరువ చేసిన ఆయన పలువురు మదిలో చిరస్థాయిగా నిలిచారన్నారు. అనంతరం సంఘం గౌరవాధ్యక్షులు చిన్నపంగు గోపయ్య సన్మాన పత్రాన్ని చదివి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, పర్యవేక్షకులు కోడి రెక్క మట్టయ్య, పిడి ఎడ్విన్, విశ్రాంత తహసిల్దార్ పరంగి మంగయ్య, బూరుగు వెంకులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, ప్రేమ్ కుమార్, తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్, సుకనయ్య, దాసు.మాజీ కౌన్సిలర్ గుడిసె దుర్గాప్రసాద్, జోసెఫ్, తులసి రామ్, సుధాకర్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుడిగా రేసు జగదీష్

మద్దిరాల/సెప్టెంబర్3:ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముకుందపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ ఆధ్వర్యంలో రేస్ జగదీశ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మీసాల రాజమల్లు, మీసాల నర్సయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి మండల పార్టీ అధ్యక్షులు పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, అక్కిరెడ్డి ఉపేందర్ రెడ్డి నాగలి శ్రవణ్ మూరగుండ్ల సోమయ్య, మారెల్లి యాకయ్య శ్రీనివాస్ మోడం వెంకన్న నరహరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్ల మండలంలో 22142 ఓటర్లు



నేరేడుచర్ల సెప్టెంబర్ 3 ప్రభాత వార్త

నేరేడుచర్ల మండలంలో 19 గ్రామ పంచాయతీలలో 168 వార్డులలో 22142 మంది ఓటర్లు నమోదు చేసుకున్నారు, అధికారుల ఓటర్లతుది జాబితా విడుదల ప్రకారం మండలంలో 10720 పురుషులు, 11422 మంది మహిళలు ఓటు నమోదు చేసుకున్నారు, బక్కయ్య గూడెంలో 614, బోడలదిన్నలో 545, బూర్గుల తండాలో 682, చిల్లేపల్లిలో 1575, దాచారంలో 1442, దిర్సించర్లలో 3326, ఫతేపురంలో 821, జానల్ దిన్న లో 381, కల్లూరులో 1614, కందుల వారి గూడెంలో981, లాల్ లక్ష్మీ పురంలో 470, మేడారంలో 1510, ముకుందాపురంలో 1272, పెంచికల్ దిన్న లో 2542, పులగం బండ తండలో 368, రోల్లవారిగూడెంలో 565, సోమవరంలో2102, వైకుంఠాపురంలో 659, ఎల్లారంలో 296 మంది ఓటర్లు నమోదు చేసుకున్నట్లు మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో తుది ఓటర్ల జాబితా విడుదల చేశారు,

## గణపతి నవరాత్రుల్లో అన్న ప్రసాద వితరణ



నేరేడుచర్ల సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

గణపతి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా బుధవారం నేరేడుచర్ల లోని ఎస్ ఆర్ కె రెసిడెన్సీలో నిర్వహించిన మహా అన్నదాన ప్రసాద వితరణను ఎస్ ఐ రవీందర్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, అపార్ట్ మెంట్ అధ్యక్షుడు భువనగిరి అంజయ్య,నవరాత్రుల ఉత్సవాల కన్వీనర్చిత్తనూరు రామకృష్ణ, మాజీ సోమప్ప చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్, వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి మ, డిస్ట్రిక్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులుఈగ్రశీనివాసరావు, కందిబండ హరిప్రసాద్అరిబండి కిరణ్ కుమార్,రావులపల్లి రోశయ్య,ఒరుగంటి భాస్కర్ నీలా శ్రీనివాస్, జగని శ్రీనివాస్ ,అండే కార్ రామోజి,శ్రీరామ్ సత్యనారాయణ గరిణె కామేశ్వరరావు కట్టమూరి మధు శ్రీరామ్ తరుణ్ ,రాచకొండ వినయ్ ఆదినారాయణ యడవెల్లి వెంకటరెడ్డి వేమూరి నరేందర్ కురువెళ్ల రవి తదితరులు పాల్గొన్నారు

## నల్ల కనెక్షన్ల పై



## అవగాహన

నేరేడుచర్ల సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలి టీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 94 వ రోజు బుధవారం 9,10వ వార్డులలో నల్ల కనెక్షన్ల ఆన్ లైన్ పై అవగాహన కల్పించారు, తడి చెత్త పొడి చెత్త ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి, డెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు, విధి వ్యాపారులు సిఐజి గ్రూపుల ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు,వన మహోత్సవం

## ఘనంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



మేళ్లచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

స్థానిక శ్రీవాసవి భవన్లో బుధవారం గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవముల 8వ రోజు కార్యక్రమాలలో భాగంగా పరివర్తన ఏకాదశి సందర్భంగా శ్రీసత్యనారాయణస్వామివారి సామూహిక వ్రతాలు అత్యంత ఘనంగా జరిగాయి. వంకాయల గురునాథం కృష్ణకుమారి, దాసా సతీష్ పద్మ, కొప్పురావూరి సుబ్రహ్మణ్యం శైలజ, చంద్రయ్య అంజలి, కటకం కేశవరావు నాగలక్ష్మి, వరగాని నాగరాజు కల్యాణి, రావమడుగు సాంబశివరావు ఇందిర, తవ్వ అనిల్కుమార్ ప్రసన్న, భోజనపల్లి ప్రసాదరావు నాగమణి దంపతులు పీటలపై ఆశీనులు కాగా వేద పండితులు సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచా ర్యులు సత్యదేవుని వ్రతములు, గణపతిస్వామివారి అభిషేకములు, మంగళహారతులు, వివిధ పూజా కార్యక్రమాలను శాస్రోక్తంగా జరిపించారు. తదుపరి దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో, అన్ని దే వాలయాలలో, పరిశ్రమ కాలనీలలో గణపతిస్వా మివారి 8వ రోజు నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ,శివవిష్ణు వర్ధనశర్మ,శివధనుంజయశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వా సుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్కుమారాచార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## క్రీడల రంగంలో అగ్రస్థానంలో ఉండాలి

మేళ్లచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలస్థాయి వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో



బహుమతుల ప్రదానోత్సవంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ మేళ్లచెరువు మండల విద్యార్థులు క్రీడారంగంలో అగ్రస్థానంలో ఉండాలని కో రారు. చదువులతోపాటు క్రీడలలో కూడా శ్రద్ధ చూపాలన్నారు. క్రీడారంగంలో ఉన్నతస్థాయికి ఎదిగిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. విద్యార్థులందరికీ కొట్టె వెంకయ్య కమలమ్మ జ్ఞాపకార్థం కుమారులు రవీంద్రరావు,శ్రీనివాసరావు,శ్రీహరి క్రీడా దుస్తులను బహూకరించారు.కోదాడకు చెందిన ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజీ మరియు ఐఐటి మెడికల్ అకాడమీ వారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను బహూకరించారు. ఈ కార్యక్రమాలలో భూక్య రాములు నాయక్,షేక్ ఫాతిమాబేగం,గంధం రంగారావు,కొండా ఉపేందర్రావు, దొంగరి నాగేశ్వరరావు,రాజ్యలక్ష్మి, బసవయ్య,శ్యాం, కిరణ్,వెంకట్,రా మాంజనేయులు,కొట్టె రవీందర్రావు,భాస్కరరావు, చంద్రశేఖర్,చింతా ఉపేందర్,బొగ్గారపు మదన్మోహనగుప్త,పిన్ని మధు, అర్వపల్లి హనుమంతరావు,షే క్ రహనాబేగం,ఉయ్యాల నాగేశ్వరరావు,కేర్ల శ్రీనివాసరావు,బాలాజీ,భాస్కరరావు,అర్వపల్లితోపాటు మండలంలోని అన్ని గ్రామాల ఉపాధ్యాయులు,విద్యా ర్థులు,స్థానిక గ్రామపెద్దలు,స్కూల్ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉచిత ఎంసెట్ నీట్ జేఈఈ మెటీరియల్ పంపిణి

నేరేడుచర్ల సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోనిప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థిని విద్యార్థులకు ఇన్ చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ ఉచితంగా పోటీ పరీక్షల పుస్తకాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పోటీ పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ స్థాయిని చేరుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు కే. ప్రణతి కేఎల్ నరసింహారావు నరేందర్ అంజయ్య నరసింహ చారి గణేశ్ వెన్నెల వీరేశ్ వెంకన్న సుశాంత్ పాల్గొన్నారు

## హుజూర్ నగర్ వార్త

## బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం



హుజూర్నగర్టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర శాసనసభలలో బిసిలకు పంచాయితీరాజ్ ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చేసిన బిల్లు ఆమోదం పొందటం చారిత్రాత్మకమనికాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్రావు, పిసిసి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు,పిసిసి రాష్ట్ర నాయకుడు ఎండి.అజీజ్పాషా, మాజీ ము న్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్గౌడ్లు అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో బిసి బిల్లును హర్షిస్తూ వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ప్రభుత్వం అని, మరోసారి బిసి రిజర్వేషన్ను అమలు చేస్తూ నిరూపించుకుందని అన్నారు. కుల గణ న, బిసి రిజర్వేషన్లు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. సిఎం రేవంత్రెడ్డి, మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డిల నేతృత్వంలో పంచాయితీరాజ్ చ ట్టం ..2018లోని సెక్షన్ 285ను సవరిస్తూ 42 శాతం రిజర్వేషన్లు బిసిలకు అమలు చేయడానికి ప్రయత్నించడాన్ని బిసి వర్గాలు ఎంతో ఆనందాన్ని వ్య క్తం చేస్తున్నాయని అన్నారు. బిసి రిజర్వేషన్ల అమలుకు బిల్లులను గవర్నర్, రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలిపి బిసిలకు రిజర్వేషన్లు, ఎన్నికలలో అవకా శాలకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు మన్సూర్ అలీ,జక్కుల మల్లయ్య,గల్లా వెంకటేశ్వర్లు,ముశం సత్యనా రాయణ,సమ్మెట సుబ్బరాజు,పాశం రామరాజు,బొడ్డు గోవిందరావు,బెల్లంకొండ వెంకటనారాయణ,బిక్కన్ సాహెబ్,మోదాల సైదులు,కోడి ఉపేందర్,కంక ణాల పుల్లయ్య,కస్తాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువుకై కృషి చేసిన గోవింద్నాయక్



హుజూర్నగర్టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

పేద విద్యార్థుల చదువు, అభ్యున్నతికై కృషి చేసిన ఆదర్శ ఉపాధ్యాయుడు దివంగత గోవింద్నాయక్ అని ఎమ్మెల్సీ శంకర్నాయక్, ఎస్టీయు రాష్ట్ర ప్రధా న కార్యదర్శి సదానందగౌడ్లు అన్నారు. బుధవారం కౌండిన్య ఫంక్షన్హాల్లో ఇటీవల గుండెపోటుతో మరణించిన తాళ్లమల్కాపురం ప్రధానోపాధ్యాయు డు గోవింద్నాయక్ సంతాపసభలో వారు మాట్లాడుతూ మారుమూల తండాలో గిరిజన కుటుంబంలో జన్మించి కష్టపడి ఉపాధ్యాయుడిగా ఎంపికై నల్ల గొండ ఉమ్మడి జిల్లాలో ఆయన పేద విద్యార్థుల చదువుల అభ్యున్నతి కోసం, వారి ప్రగతి కోసం కృషి చేశారని కొనియాడారు. ఆయన అకాల మరణం బాధాకరమని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి, సంతాపాన్ని తెలియజేస్తున్నామని ఆయన ఆశయ సాధనలో ప్రతి ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని కోరారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో రూ.63 వేల చెక్కును వెంకటేష్, ఉపేందర్లు గోవింద్నాయక్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి.సత్యనారాయణ,జిల్లా అధ్యక్షుడు ఒరుగంటి నాగేశ్వరరావు, గిరిజన ఉపా ధ్యాయ సంఘం నాయకులు ధరావత్ మోతీలాల్,ఎంఈవోలు చత్రునాయక్,సైదానాయక్,హెచ్ఎంలు సువర్ణ,నాగమణి,భూక్య మంజునాయక్,కెవిఎన్. మూర్తి,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘ నేతలు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల నెరవేరింది : ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నెరవేరిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో 25 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వగా15మంది లబ్ధిదారులు ఇండ్లకు ముగ్గుపోసి,కొబ్బరికాయలుకొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ఇండ్లను త్వరితగతిన నిర్మాణం చేసుకోవాలని,మిగతా అర్హులైన వారికి రెండో విడతలో ఇల్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఆర్థిక సమస్య ఉంటే మహిళ సంఘాలలో లక్ష రూపాయల వరకు సహాయం అందిస్తామని, దానితోపాటు వికలాంగులకు బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో 50 బస్తాల సిమెంట్ కూడా సహాయం చేస్తామని అన్నారు. గ్రామంలో ఎవరు మొదటగా ఇల్లు నిర్మాణం చేస్తారో వారి గృహ ప్రవేశానికి వచ్చి పట్టుబట్టలతో పాటు, యాట పొట్టేలు అందజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ఆలేరు నియోజక వర్గ మొదటి స్థానంలో ఉందని అన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుపుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చొరవతో ఆలేరు నియోజకవర్గానికి మొదటి విడత 3700 ఇండ్లు మంజూరైనాయని అన్ని



నిర్మాణ పనులు సాగుతున్నట్లు తెలిపారు. రాని వాళ్ళు అధైర్యపడవద్దని రెండో విడతలో అర్హులం దరికీ అందజేస్తామని అన్నారు.గత పదిఏళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లోనే నియోజకవర్గంలో 3700 ఇండ్లు ఇవ్వడం ప్రజా పాలనకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్.ఓబిసి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్ యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్ బొత్త రాములు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఏలగల వెంకటేశ్వర్లు, బాబు నాయక్, మాజీ ఉపసర్పంచులు సముద్రాల వెంకటేష్, మనోహర్ రెడ్డి నాయకులు బాలు యాదవ్, జింకల ఎల్లేష్ యాదవ్, గుర్రాల కనకరాజు, సురేందర్ నాయక్ పాల్గొన్నారు.

## ఏకాదశి పురస్కరించుకొని లక్షపుష్పార్చన

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో బుధవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్షపుష్పార్చన పూజలు ఆగమ శాస్త్రరీతిలో వైభవంగా కొనసాగాయి. ప్రభాతవేళ సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన అర్చకులు స్వయంభువులను పంచామృతాలతో అభిషేకించి తులసీదళాలతో అర్చించారు.ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి స్వర్ణసింహాసనంపై అధిష్ఠింపజేశారు.స్వామి, అమ్మవార్ల సహస్రనామ పఠనాలతో అర్చకస్వాములు, వేదపండితులు వివిధ



రకాల పుష్పాలతో లక్షపుష్పార్చన పూజలు చేశారు.సుమారు రెండు గంటల పాటు పుష్పార్చన పర్వాలు కొనసాగగా..పుష్పార్చనలో పాల్గొన్న భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు,ఆశీస్సులు అందజేశారు. ప్రాకార మండపంలో హోమం,నిత్యతిరుకల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇదిలా ఉండగా క్షేత్రపాలకుడు ఆంజనేయుడికి విశేషపూజలు కొనసాగాయి. కొండపైన ప్రధానాలయం,విష్ణుపుష్కరిణి,శివాలయం,పాతగుట్ట ఆలయాల్లోని ఆంజనేయస్వామిని కొలుస్తూ అర్చకులు వేదమంత్రపఠనాలతో అభిషేకించి నాగవల్లీదళాలతో అర్చించారు.శివాలయంలో రామలింగేశ్వరుడికి నిత్యారాధనలు,యాగశాలలో నిత్యరుద్రహవనం స్మార్తసంప్రదాయ రీతిలో కొనసాగాయి.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సామూహిక హోమం

**ఆలేరు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ దుర్గా భవాని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం సామూహిక హోమం కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గణపతి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిక్క శ్రవణ్ కుమార్ దంపతులు, తోట ప్రశాంత్ దంపతులు, కొంతం వెంకటరెడ్డి దంపతులు, కొంతం వినయ్ రెడ్డి దంపతులు,చింతకింది శంకర్ దంపతులు,కమిటీసభ్యులు మామిడాల శివకృష్ణ,మంగ మనోజ్,తోట విశ్వనాథ్, తోట మంజునాథ్,పుట్ట కిరణ్, దూసరి లర్షన్, యశ్వంత్ రెడ్డి, అజయ్,విజయ్ రాజేందర్, ఉదయ్, శ్రీహిత్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏకాదశి సందర్భంగా రాజపేటలో నగర సంకీర్తన

**రాజాపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**



ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని బుధవారం రాజాపేట మండలంలో నగర సంకీర్తన కార్యక్రమాలు జరిగాయి.మర్కుకుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్శర్మ పర్యవేక్షణలో రాజాపేట రఘునాథపురం చల్లూరు కాల్వపల్లి గ్రామాలలో ఖిఖిహరే రామ హరే రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ హరే హరేఖిఖి ఏక నామంతో సంకీర్తన కొనసాగింది. రాజపేటలో ప్రత్యేకంగా పల్లకి సేవ నిర్వహించారు. హరే రామ నామ జపం చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పలు ఆలయాల సందర్శన చేసుకుంటూ నగర సంకీర్తన కొనసాగింది. రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## అనిల్ జన్మదిన వేడుకల్లో జర్నలిస్టులు పాల్గొనాలి

**ఆలేరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**



టీయుడబ్ల్యూజేహెచ్-143 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు జూకంటి అనిల్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొననున్నారు.ఈ క్రమంలో తన స్వగ్రామంలోని టంగుటూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయనున్నట్లు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్(టీజెయు) ఆలేరు మండల అధ్యక్షుడు కుళ్ళ సిద్దులు తెలిపారు.ఈ సేవా కార్యక్రమానికి జర్నలిస్టులు,మిత్రులు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 50 కిలోల బియ్యం అందచేత

**రాజాపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**



మండలంలోని చల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన చిక్కుడు రాములు కుటుంబాన్ని గురువారము ప్రజా సేవ సమితి సభ్యులు పరామర్శించి సేవాసమితి తరుపున 50 కేజీల బియ్యం అందచేశారు.స్కూలు అటెండర్‌గా 40 సంవత్సరాల పాటు ఉద్యోగసేవలు అందించినట్టు గుర్తుచేశారు. ఈకార్యక్రమం లో సేవాసమితి సభ్యులు,పోతరాజు శేఖరు,గణపురం శ్రీకాంత్,ఉచ్చేంతల రాజు,బొంత ప్రవీణ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్03, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆలయంలో శ్రీస్వామివారి సుదర్శన నారసింహ హోమములో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వారికి మొదటగా ఆలయ అధికారులు ప్రత్యేక స్వాగతం పలికారు. దర్శనము తదుపరి వేద ఆశీర్వాదము అందచేసారు.ఆలయ అర్చకులు, స్వామివారి లడ్డు ప్రసాదం అందచేసిన ఆలయ అధికారులు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు

**రాజాపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**



రాజపేట మండల కేంద్రంలోని పురగిర క్షత్రియవాడ లోని అభయాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద బుధవారం సామూహిక సత్యనారాయణ వ్రత పూజలను నిర్వహించారు.ఆలయ అర్చకస్వాములు చలివేదుల రాజేశ్వర్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా మంచాల భద్రయ్య కవిత దంప తులు అన్నదానంకు సహకరించారు.పలువురు పుణ్యదంపతులు వ్రత పూజ ల్లో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన గణనాథుని సమక్షంలో పూజాకార్యక్రమాలు జరిగాయి.అనంతరం తీర్థప్రసాద ,అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి.

## తుంగతుర్తిమెయిన్ రోడ్డు పై గుంతలు పూడ్చరా

*తుంగతుర్తి . సెప్టెంబర్ 3. ప్రభాతవార్తతుంగతుర్తి*

మెయిన్ రోడ్డు దుస్థితి ఎవరు పట్టించుకోరా అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నుంచి మద్దిరాల వైపుకు వెళ్లేప్రధాన రహదారి తుంగతుర్తి లోని ప్రభుత్వ దావకాన నుంచి జూనియర్ సివిల్ కోర్టు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారిందని అన్నారు. గతంలో గుంతలను మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు చేయించారు కానీ ఆసుపత్రి నుండి కోర్టు వరకు గుంతలను పూర్తి చేయకుండా వదిలేశారని అన్నారు. ఇప్పుడు ఆ గుంతలు ప్రమాదకరంగా మారి వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. నేడు రాజకీయాలు వ్యాపారం అయిపోయాయని మా ఇంటికి వస్తే ఏమి చేస్తావు మీ ఇంటికి వస్తే ఏమి



ఇస్తావు అన్నట్టుగా మారిపోయిందని అన్నారు పేద ప్రజల చేత ఎన్నికైన నాయకులు, ప్రభుత్వ అధికారులు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఈ రోడ్డు మరమ్మత్తుల గురించి రోడ్డు బోనాల శాఖ మంత్రి, ఆర్ అండ్ బి అధికారులకు కు వినతి పత్రం ఇచ్చానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించాలని కోరారు. లేనిపక్షంలో రోడ్డుపై ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సెప్టెంబర్ 5వ తేదీ శుక్రవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*

పట్టణంలో సెప్టెంబర్ 5వ తేదీన గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనంతుల కృపాకర్, ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు అన్నారు.. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో దాదాపు 450 విగ్రహాలు ఏర్పాటు చేశారని నవరాత్రుల పూజలు నాలుగో తారీకుతో ముగుస్తాయని, కాబట్టి 5వ తేదీన శుక్రవారం నాడు గణేష్ నిమజ్జన శోభాయాత్రను అత్యంత వైభవంగా శోభాయమానంగా నిర్వహించి, సూర్యాపేట సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ లో విగ్రహాల నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. నిమజ్జనం కార్యక్రమానికి జిల్లా



కలెక్టర్, ఎస్పి సహకారంతో 14 ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కావున సూర్యాపేట పట్టణంలోని 48:వార్డులలోని విగ్రహాలన్నీ సద్దల చెరువులో నిమజ్జనం చేయాలని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, బైరు వెంకన్న, దంతాల రాంబాబు , కార్యదర్శి గందూరి రమేష్, భువనగిరి సృజన్, కారింగుల ఉపేందర్ విహెచ్పి ఖిజిల్లాఅధ్యక్షులు, చేకూరి కృష్ణ, కోడి లింగయ్య, గుండా వెంకన్న, మహంకాళి సోమయ్య, బైరు విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బూర శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*

బూర శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం తాళ్లగడ్డ పాత డీఎస్పీ ఆఫీస్ సందులో గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని అనారోగ్యానికి గురైన పేద ప్రజలకు యువ డాక్టర్ బూర శివ కుమార్ గౌడ్ నిర్వహణలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు నాయకులు అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు పేద ప్రజలకు వైద్యం ఖరీదైంది కాబట్టి అన్ని రకాల అనారోగ్య సమస్యలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కక్కిరేణి నాగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కేక్కిరేణి



సత్యనారాయణ,బూర వెంకన్న,డాక్టర్లు అయిత గోని సందీప్, వట్టి కొండ త్రినాథ్, శ్రీ ప్రియ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బూర వంశీ, రాపర్తి శ్రీకాంత్ కక్కిరేనీ శివ సంకీర్తే, బైరు మణిదీప్, వీరమను, నర్సింగ్ సందీప్, కక్కిరేణి దేవేందర్, పర్వతపు గణేష్, విజయ్ భాస్కర్, నవీన్, వెంకటేష్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్లాట్ బుక్ చేసిన లబ్ధిదారుల కి ఆ రోజే రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

*సూర్యాపేట, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*




భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవిన్యూ సదస్సు లో వచ్చిన అర్జిలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా రెవెన్యూ సేవలు ప్రజల చెంతకు వెళ్లేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన ఆర్డీఓ లతో, తహసీల్దార్లతో వెబ్ ఎక్స్ ద్వారా భూ భారతి, ప్రజవాణి ఆర్జీలు, ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక సరఫరా, మీసేవ సర్టిపికెట్ల పెండింగ్ పై సమావేశం నిర్వహించారు.భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఆర్జీలపై రెవెన్యూ డివిజనల్ వారీగా సమీక్షి స్తూ చాలా రోజులుగా పరిష్కారం కానీ భూ సమస్యల కై భూ భారతి చట్టం రూపొందిచటం జరిగిందని, ఒకవేళ తిరస్కరణకు గురైన ఆర్జిలకు సరైన కారణాలతో వివరించాలని సూచించారు.ఆర్ఎస్ ఆర్ అదనపు నమోదులు ఉన్న సర్వే నెంబర్లను గ్రామాల వారీగా గుర్తించి, రికార్డులు పరిశీలించి,క్షేత్రస్థాయి పర్యటన చేసి భూమిలేని రైతులకు నోటీసులు జారీ చేసి తొలగించాలని అదేవిధంగా ఎవరికైతే ఆన్లైన్లో నమోదు కావాలో వారి పేర్లు నమోదు చేయాలని సూచించారు .రాష్ట్ర స్థాయి ప్రజావాణి, జిల్లా ప్రజావాణి లలో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. పేదవాని సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని వాటి నిర్మాణం కొరకు ఇసుక ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది కాబట్టి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపీడీవోలను సమన్వయం చేసుకుంటూ, పంచాయతీ సెక్రెటరీ ల ద్వారా గ్రామాల వారీగా సమాచారం తీసుకొని ప్రతి ఇంటికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

## జెడ్ పి సీ ఈ ఓ ఆకస్మిక తనిఖీ

*పెన్ పహాడ్,సెప్టెంబర్ 3( ప్రభాత వార్త )*



. పెన్ పహాడ్ మండలంలోని అనంతారం .సింగారెడ్డి పాలెం గ్రామాల్లో బుధవారం జిల్లా పరిషత్ సీఈఓ అప్పారావు ఆకస్మిక తనిఖీ నిర్వహి ంచారు. నిర్మాణంలో ఉన్న పశువుల కొట్టాలను.ఇంకుడు గుంటలను. బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్. ల ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో.. ఏపీవో రవి. ఈసీ మహేష్.. టీ ఏ లు ఏక స్వామి. రామకృష్ణ. పంచాయతీ కార్యదర్శులు అఖిల్. సోమయ్య. క్షేత్ర సహాయకులు జ్యోతి. బేగం పాల్గొన్నారు.

## అర్వపల్లి గ్రామ పంచాయతీలో ఏకైక ఇందిరమ్మ ఇల్లు మంజూరు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్03:(ప్రభాత వార్త )*

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కేవలం ఒకే ఒక్క ఇందిరమ్మ ఇల్లు సీతారాంపురం ఆమ్లెట్ గ్రామంలో గుర్రం యాదమ్మ గారికి మాత్రమే ఎం. పి. కోటాలో మంజూరు అయింది. ఈ ప్రొసీడింగ్ ప్రత్రం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు యోగనందస్వామి దేవాదాయ చైర్మన్ అనిరెడ్డి రాజేందరరెడ్డి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, అర్వపల్లి గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు మేకల రాంబాబు ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## వాహనాల వేలం పాట ద్వారా ప్రభుత్వానికిఆదాయం

*తుంగతుర్తి . సెప్టెంబర్ 3. ప్రభాతవార్తఎక్సైజ్*



క్రైమ్ కేసులో స్వాధీనం చేసుకున్న వాహనాలకు బుధవారం మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఆరు వాహనాలకు వేలంపాట నిర్వహించారు.ఈ వేలం పాట ద్వారా ఆరు వాహనాలకు 60 వేల రూపాయలకును 88600 రూపాయలకు వేలం పాట పాడారు జిఎస్టి తో కలుపుకొని 104548 రూపాయల ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు

## యూకేజీ తరగతుల ప్రారంభం

*మోతె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త.*



.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి గోపాల్‌రావు అన్నారు. మానిటరింగ్‌లో భాగంగా బుధవారం రావిపహాడ్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెక్షన్ (యూకేజీ)కు అనుమతి లభించిందని ,ప్రీ ప్రైమరీ సెక్షన్‌ను ప్రారంభించి విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. 3 సంవత్సరాలు పూర్తయిన పిల్లలను తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించాలని ,వీరి కోసం ప్రభుత్వం త్వరలో ఒక ప్రత్యేక ఉపాధ్యాయుడు, ఒక ఆయా ను నియమించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందజేస్తామని తెలిపారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటి విడతలో 9 మంది విద్యార్థులను చేర్పించిన ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాయకపు పరమేష్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు అమృత రెడ్డి, ఉపాధ్యాయులు పాపిరెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా



*మోతె, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)*

మోతె మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు రెండు ,మూడు నెలలుగా వేతనాలు బకాయి ఉన్నాయని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల వేతనాలు చెల్లించాలనీ, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో ఆంజనేయులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు , పాల్గొన్నారు.

# అక్రమార్కులకు మెడకు బిగిస్తున్న మరిన్ని ఉచ్చులు

రంగంలోకి దిగిన పౌరసరఫరాల శాఖ జనరల్ మేనేజర్

క్షేత్రస్థాయి అక్రమాలపై పూర్తిస్థాయిలో కూపీ

వ్యవసాయశాఖ సిబ్బందిలో గుబులు వెలుగులోకి రానున్న మరిన్ని అక్రమాలు



**భువనగిరి ,సెప్టెంబర్ 3(ప్రభాతవార్త):**

బోగస్ రైతులను సృష్టించి కొనుగోలు కేంద్రాలకు దాన్యం రాకపోయినా వచ్చినట్లు, సదరు ధాన్యాన్ని తూకం వేసినట్లు కాకి లెక్కలు సృష్టించి మిల్లులో ధాన్యం దిగుమతి చేసుకున్నట్లు ట్రక్ షీట్ల తయారు వ్యవహారం వాస్తవమేనని ఎట్టకేలకు అధికారులు నిర్ధారణ చేశారు .ఈ వ్యవహారంపై ఇప్పటికే నిర్వాహకులపై అక్రమ కేసులు నమోదైన విషయము తెలిసిందే. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చోటుచేసుకుంటున్న అక్రమాల బాగోతలపై ఇటీవల వార్త దినపత్రికలో వరుస కథనాలతో అనేక అక్రమాలను వెలుగులోకి తెచ్చింది .దీనికి స్పందించిన రాష్ట్ర విజిలెన్స్ శాఖ క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమాలు చోటు చేసుకున్న వ్యవహారాలను క్షేత్రస్థాయిలో పర్యటించి అందుకు బాధ్యులైన వారి చిట్టాను నేరుగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు నివేదించారు .బోగస్ రైతుల పేరిట తప్పుడు రికార్డులు సృష్టించి లక్షల రూపాయల ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన అక్రమాల బాగోతంపై క్షేత్రస్థాయిలో మరోసారి సమగ్రమైన విచారణ చేపట్టేందుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ జనరల్ మేనేజర్ జి .రాజేందర్ ను విచారణ అధికారిగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ నియమించారు. ధాన్యాన్ని తూకం వేయడానికి ముందు వ్యవసాయ శాఖ సిబ్బంది పాత్ర కీలకమైనప్పటికీ వారి యొక్క శాఖ అధికారిక యూజర్ ఐడి, పాస్వర్డ్ లు ఎలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిల కు చేరాయన్న కోణంలో ప్రత్యేక విచారణ సాగుతుంది. దాన్యం అమ్మినట్లు రికార్డుల్లో పేర్కొన్న కొంతమంది రైతులకు సెంటు భూమి లేకపోయినా సదరు వ్యవసాయ శాఖ పోర్టల్ లో ఎలా భూములను సృష్టించారో, అందుకు దాని వెనకాల ఎవరెవరి ప్రమేయం ఉందో నేరుగా విచారణ అధికారి వ్యవసాయ శాఖ సిబ్బంది నుంచి ఆరా తీయడంతో అసలు వ్యవహారం వెలుగులోకి వస్తుంది.యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు క్రమంగా అక్రమాల కేంద్రాలుగా మారుతున్నాయి. ఒకవైపు నిజమైన రైతులు ప్రభుత్వ మద్దతు ధర కోసం నెలల తరబడి ఎదురుచూస్తుంటే, మరోవైపు నకిలీ రైతుల పేర్లతో కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నయన్న ఆరోపణలు సైతం లేకపోలేదు

**.నకిలీ రైతుల సృష్టి.**

.భూమి లేకున్నా రికార్డుల్లో ఎకరాలు సృష్టించడం.ఒకే రైతు పేరుతో అనేక సార్లు ధాన్యం అమ్మినట్లు చూపించడం.ధాన్యం లేని తూకాలు:కొనుగోలు కేంద్రానికి గింజ రాకపోయినా, పుస్తకాలలో క్వింటాళ్ల నమోదు చేయడం.బోగస్ ధాన్యంకు తూకం వేసినట్లు చూపించి ట్రక్ చీట్లు తయారు చేయడం.

ట్రక్ షీట్ల మాయాజాలం.

.మిల్లుల్లో ధాన్యం చేరకపోయినా, రవాణా అయినట్లు కాగితాలు సిద్ధం చేయడం.ప్రభుత్వ గిడ్డంగుల్లో నిల్వలుగా చూపించి చెల్లింపులు మంజూరు చేయించుకోవడం పట్ల రాష్ట్ర విజిలెన్స్ శాఖ తీవ్రంగా పరిణగించింది.విజిలెన్స్ దర్యాప్తు...ఇటీవల వార్తా దినపత్రిక లో వెలుగులోకి వచ్చిన కథనాలను రాష్ట్ర విజిలెన్స్ శాఖ తీవ్రంగా పరిగణించింది.ఈ వ్యవహారంలో ఉన్న అధికారులపై సాక్ష్యాలతో కూడిన నివేదిక రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్‌కి చేరింది.విచారణ అధికారి జి. రాజేందర్ ప్రత్యేకంగా జిల్లా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్నారు.నేరుగా వ్యవసాయ శాఖ సిబ్బందిని ప్రశ్నిస్తూ, యూజర్ ఐడీలు, పాస్‌వర్డు ఎలా బయటపడ్డాయో తెలుసుకుంటున్నారు.నకిలీ రైతుల పేర్లతో లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు మాయమైనట్లు నిర్ధారణ అయ్యే దశకు చేరింది.గతంలో కూడా భువనగిరి జిల్లాలో కొన్నిమండలాల్లో ఇలాంటి మోసాలు వెలుగులోకి వచ్చిన సంఘటనలు సైతం లేకపోలేదు

## మంత్రి పదవి మీద తప్ప ప్రజా సమస్యల మీద సోయి లేని మునుగోడు ఎమ్మెల్యే

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 3 పభాతవార్త:**

నారాయణపురం మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వార్షిత్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై బుధవారం పట్టణంలో నిరసన ర్యాలీ,తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ నారాయణపురం మండలం హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్నా ఇటు కృష్ణానది అటు మూసీ నదికి మధ్యలో ఉన్న ఈ మండలంలోని గ్రామాలు ఎడారులను తలపిస్తున్నాయని, ఇక్కడ రైతులు సాగునీరు లేక హైదరాబాద్ వలస వెళ్లి కూలీ పనులు చేసుకునే దౌర్భాగ్య పరిస్థితి ఇక్కడి రైతన్నలకు ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి మీద ఉన్న సోయి ప్రజా సమస్యల మీద లేదన్నారు. ఆయన వెంటనే రాజీనామా చేయాలని, ఈ జిల్లా మంత్రులు ప్రజల సమస్యలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని నారాయణపురం మండల రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను తీర్చడం కోసం నారాయణపురం మండలానికి శివన్న గూడెం ప్రాజెక్టు నుండి ఎత్తిపోతల ద్వారా రాచకొండ గుట్టల్లో రిజర్వాయర్ ను ఏర్పాటు చేసి అక్కడి నుండి గొలుసుకట్టు చెరువుల ద్వారా నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు సాగునీరును అందించడం ద్వారా రైతాంగానికి మేలు జరగడంతో



పాటు ఈ ప్రాంత భూగర్భంలో ఉన్న ఫ్లోరైడ్ భూతాన్ని తరిమి కొట్టవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,మండల అధ్యక్షుడు సర్వి రాజు, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,వంగరి రఘు,తంగేళ్ల సత్తయ్య,జక్కర్తి బిక్షం,నందగిరి జగత్ కుమార్,ఆత్కూరి రాములు,బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్,గొల్లూరి యాదగిరి సాగర్,సంపతి సుధాకర్ రెడ్డి కట్కూరి లక్షీ ్మ వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను ,సుర్వి వెంకటేష్ గౌడ్ భూసా శ్రీను,నర్రి లక్షీ ్మనరసింహ,కోడూరు బీరయ్య,సూరపల్లి సరిత జవహర్,జర్పుల వినోద్ కుమార్,ఉప్కాగుల గిరిబాబు గౌడ్,కొర్ర నరేందర్ నాయక్,ఆంబోతు హాతిరాం నాయక్,గూడూరు మంజునాథ్ రెడ్డి,సంగిశెట్టి లక్షీ ్మనారాయణ,బద్దం యాదయ్య గౌడ్,వీరమళ్ళ జంగయ్య గౌడ్, సుర్వి లింగ స్వామి గౌడ్,గూడెల్లి బాలరాజు,శిఖలం మెట్ల వెంకటేష్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,భూత్ అధ్యక్ష,కార్యదర్శులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తహశీల్దార్ కార్యాలయం ముందు త్రిబుల్ ర్ నిర్వాసితుల ధర్నా

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 3 పభాతవార్త:**

రింగ్ రోడ్డు నిర్మాణం పాత పద్ధతి దారిని చేపట్టాలని భూ నిర్వాసితులు బుధవారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే చిమ్మిరియాల పుట్టపాక గుడిమల్కాపూర్ తదితర గ్రామాల ప్రజలు తదితర గ్రామాల రైతులు పాల్గొని ధర్నా నిర్వహించారు. రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం గతంలో గతంలో చేసిన సర్వే ప్రకారం నిర్మాణం చేపట్టాలని బడా బాబులు పెద్ద పెద్ద కంపెనీల భూములను రక్షి ంచడం కోసం అధికారులు పేద రైతుల భూములను లాక్కునేందుకు మరో సర్వే చేసి భూమిని నమ్ముకుని జీవించే రైతుల పొట్ట కొడుతున్నారని తక్షణమే పాత అలైన్మెంట్ను ప్రకారమే చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని తదితర గ్రామాల ప్రజలు రైతులు హెచ్చరించారు ఈ రింగ్ రోడ్డు నిర్మాణం పేద రైతులకు గుదిబండగా మారిందని పేద రైతులకు ప్రభుత్వం ఏమి చేయకపోగా జీవనాధారాన్ని లాక్కుంటున్నారని ఆందోళన చేశారు






## కేపిఆర్ నగర్‌లోని గణపతి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



చౌటుప్పల్ పట్టణానికే తలమానికంగా నిలుస్తున్న కళ్లెం పెంటారెడ్డి కాలనీని అన్ని విధాలుగా అభివృది ద్ద సాదించేలా పాటుపడతామని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి, సిఐ మన్మదకుమార్‌లు అన్నారు. కెపిఆర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద బుధవారం ఎస్ఐలు యాదగిరి, గణేష్‌లతో కలిసి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కానీలోని ఐఆర్ఎ గ్లోబుల్ పాఠశాల నిర్వాహకులు నీళ్ల శ్రీకాంత్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాని ్న ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ అధికారులు శ్రీధర్‌రెడ్డి, మేనేజర్ అంజయ్యతో పాటు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొంగు వెంకటేశం, కెపిఆర్ కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిడిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి అవిశెట్టి లింగస్వామి, ఉపాధ్యక్షులు యానాల రాజశేఖర్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్ బొంగు గోపాల్‌గౌడ్, కాలనీ వాసులు బూర్గు లెనిన్‌రెడ్డి, వెలిగ రాజిరెడ్డి, డా॥మహిపాల్‌రెడ్డి, ప్రసాద్, కల్యాణ్, దర్శనపు యాదయ్య, బొక్క యాదిరెడ్డి, పొట్ట శ్రీనివాస్, సతీష్‌కుమార్, సింగిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, యాస మణిదీప్‌రెడ్డి, వెల్గ వరుణ్‌రెడ్డి, సిద్ధు, అబ్బి తదితరులున్నారు. అదే విధంగా పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం, హనుమాన్‌నగర్, విద్యానగర్, బిసి కాలనీ తదితర కాలనీల్లో వినాయక మండపాల వద్ద అన్నదానాలను నిర్వహించారు.

## ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**




ప్రభుత్వ పాఠశాలలను మరింత ఆదర్శవంతమైన పాఠశాలలుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని చౌటుప్పల్ ఆర్డిఓ వి. శేఖర్‌రెడ్డి, ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యలు అన్నారు. బుధవారం తంగడపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి బోధనాసభ్యాస సామాగ్రి మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన అంశాలపై వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేసిన టిఎల్ఎం సామాగ్రి స్టాల్స్‌లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీరాబాయి, ఎంపిడిఓ సందీప్‌కుమార్, ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్, ఎఎంసి చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఎంఇఓ గురువారావు, జాన్ ఆఫ్గాన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

రెవిన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్భువనగిరి, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త): గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు. బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగాజీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్దీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కి సంబంధించి 153 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని, ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## యాదగిరి రెడ్డికిజన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



మోత్కూర్ సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)

ఏపీ ఐ డి సి రాష్ట్ర రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కంచర్ల యాదగిరి రెడ్డి జన్మదిన సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ బుధవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కంచర్ల యాదగిరి రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువా కప్పి స్వీట్ తినిపించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కంచర్ల యాదగిరి రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మండల స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్, టి ఎల్ ఎం మేళా

గుండాల, సెప్టెంబర్ 3 (ప్రభాతవా




గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల కోసం టీఎల్ఎం మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యా అధికారి మన్నె అగ్గి రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా గుండాల మండల ఎస్సై తేజం రెడ్డి, ఎంపీడీవో దేవేందర్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ పాల్గొన్నారు. ఎంపీడీవో దేవేందర్ రావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించే సమయంలో సులభమైన, ఆకర్షణీయమైన, సృజనాత్మకమైన బోధనోపకరణాలు (టీఎల్ఎంలు) తయారు చేసి ఉపయోగిస్తే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని తెలిపారు. ఈ మేళా ద్వారా ఉపాధ్యాయులు వివిధ రకాల బోధనోపకరణాలను ప్రదర్శించి, వినియోగ విధానాన్ని తెలియజేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ఎఫ్ఎల్ఎన్ మండల ఆర్పీలు జంపాల రాజు, నరేష్, సీఆర్పీలు దేవనబోయిన లింగయ్య, బసవలింగం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు ప్రారంభం

పెన్ పహాడ్, సెప్టెంబర్ 3( ప్రభాత వార్త )



క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని ఎంఈఓ రవి, తాహసిల్దార్ లాలూ నాయక్, ఎస్సై గోపికృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనాజిపురం మోడల్ స్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు అండర్ 14, అండర్ 17 క్రీడలు జరగనున్నాయి. మండల పరిధిలోని వివిధ పాఠశాల నుండి 200 మంది విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ వస్త్రం నాయక్, ప్రిన్సిపల్ కోడి లింగయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం పేరిట పరాయి పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్

మోత్కూర్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20 నెలలు కావస్తున్న రాష్ట్రంలో సాధించింది శూన్యమని మాజీ సింగిల్ విండో ఛైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మోత్కూర్లో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఉచిత బస్సు పేరున మహిళల కష్టాల చూడలేనివని రైతులు పండించిన వరి ధాన్యానికి 500 ఇస్తానని వాగ్దానం చేసి నేడు రైతులను కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు సహకార సంఘం ముందర వందల మంది రైతులు యూరియాబస్తాల కోసం వేచి చూడడం సిగ్గుచేటును విమర్శించారు. అప్పులు ఇచ్చి వసూలు చేసే దిక్కు లేదని గతంలో సహకార సంఘాల ద్వారా ఎరువులు విత్తనాలు అందించే వారి మని నేటిని.. వాటి పట్టించుకునే నాధుడు లేదని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పరిపాల మీద దృష్టి సారించి సంఘాన్ని గౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

## ఉసిల్ల వాగుపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

:భువనగిరి మండలం బస్వాపురం గ్రామ పరిధిలోని ఉసిల్ల వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బస్వాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాల్వపైన ఉన్న లో లెవెల్ బ్రిడ్జి పైన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సింహ్మా మాట్లాడుతూ బస్వాపురం గ్రామంతో పాటు ముత్తిరెడ్డిగూడెం, దాతర్ పల్లి గంగసానిపల్లి, జంగంపల్లి రాళ్లజనగాం గ్రామాలకు సంబంధించిన వందలాదిమంది ప్రజలు, వాహనాలు, వందలాది మంది విద్యార్థులు పై చదువుల కోసం, ఉపాధి కోసం అనేక మంది కార్మికులు, వృత్తిదారులు, పాల, కూరగాయల రైతులు నిత్యము భువనగిరి పట్టణానికి రాకపోకలు కొనసాగిస్తారని వీరందరూ కూడా చిన్నపాటి వర్షం పడిన, బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం, రాయగిరి చెరువులోకి కాల్వవ నుండి నీళ్లు వదిలిన ఆ వాగు వంతన దాటే పరిస్థితి ఉండదని ఆవేదన వెలిబుచ్చారు. ప్లా లెవెల్ బ్రిడ్జి నిర్మాణ విషయం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు మద్యపురం బాల్ నరసింహ, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నాయకులు నరాల చంద్రయ్య, యం.డి బాబు, చిక్కుల రాజు, నరాల కొమరయ్య, దుర్గపతి శ్రీను, చిక్క మహేష్, ఎలగల రాజయ్య పాల్గొన్నారు.



## కనీస సౌకర్యాలు కరువైన గురుకులాలు

తుంగతుర్తి . సెప్టెంబర్ 3. ప్రభాత వార్త )



కనీస సౌకర్యాలు కరువైనాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబా బా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట ్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గురుకు లాలపరిస్థితి అధ్వాన్నంగా తయా ౖరైందని స్థానిక గిరిజన పాఠశాలలో 600 మంది విద్యార్థులకు నాలుగే బాత్రూంలు ఉండడం గురుకులాల పరిస్థితికి అద్దం పడుతుందని అన్నారు. పాఠశాల ప్రారంభించి మూడు నెలలు గడుస్తున్న ఉపాధ్యాయుల కొరత ఉండడం తో విద్యార్థులు చదువులకు ఆటంకం కలుగుతుందని అనేక గురుకుల లో అపరిశుభ్రత తో కొట్టుమిటాడుతున్నాయని అన్నారు. గురుకులాల విద్యార్థుల పరిస్థితులను చక్కబెట్టేనాథుడే లేదని విద్యార్థులను పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. పర్యవేక్షణ లోపం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఆయన అన్నారు. జైల్ల కంటే గురుకులాల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు .ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకులాలను సందర్శించి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## యూరియా కొరత లేకుండా రైతులకు అందించాలి



అడ్డగూడూరు, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:

రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి జహంగీర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద బుధవారం యూరియా కొరకు బారులు తీరిన రైతులతో ఆయన మాట్లాడారు. యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలుపగా సంబంధిత పీఏసీఎస్ చైర్మన్ తో మాట్లాడి రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి కోరారు. అధికారులు చొరవ చూపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, వల్లంబట్ల శ్రీనివాసరావు, లక్ష్మీ నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గణనాధులకు బొక్క జైపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు

బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:



మండలంలోని పడమటి సోమారం, రాఘవాపురం, గుర్రాల దండి, గొగిలి తండ, చౌక్ల తండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మంట పాలలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా యువజన సంఘాలు బొక్క జైపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. విఘ్నాలను తొలగించే వినాయకుడు ఈసారి ప్రజలను సుఖ సంతోషాలతో చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి, బద్దం చంద్రశేఖర్ రెడ్డి జక్కి నగేష్, తలబోయిన జంగయ్య యాదవ్, ఆల్వా జైపాల్ రెడ్డి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

*భువనగిరి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష కమిటి జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రంగాల్లో రుణాల పంపిణీ, ప్రభుత్వ పథకాల అమలు, పెండింగ్ లోన్ల పరిష్కారం వంటి అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ పంట రుణాలు మరియు దీర్ఘకాలిక రుణాల కింద మొత్తం రూ.1028.63 కోట్లు పంపిణీ అయ్యాయని తెలిపారు. వీటిలో పంట రుణాలు మాత్రమే రూ.467.61 కోట్లు ఉండటం విశేషమని పేర్కొన్నారు. వార్షిక వ్యవసాయ రుణాల లక్ష్యం 23.69 శాతం చేరుకోవడం ఒక సానుకూల సూచికననిఅన్నారు.చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిస్తూ రంగంలో రూ.281.78 కోట్లు రుణాలు మంజూరయ్యాయి. మొత్తం ప్రాధాన్య రంగాల కింద ఇప్పటివరకు రూ.1323.92 కోట్లు పంపిణీ అవ్వడం, వార్షిక లక్ష్యం 24.55 శాతం చేరుకోవడం హర్షణీయమని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రధాన్ మంత్రి ముద్రా యోజన కింద 3,178 ఖాతాలకు రూ.63.54 కోట్లు.స్వయం సహాయక సంఘాలకు రూ.219.25 కోట్లు.మెప్మా సమభావన సంఘాలకు రూ.19.29 కోట్లు.పీఎం శ్రీ నిధి కింద మూడు విడతల్లో 12,433 దరఖాస్తులు మంజూరి అయ్యాయని తెలిపారు. పీఎం ఈజిపి, పీఎం విశ్వ కర్మ పథకాల కింద గణనీయమైన రుణాలు మంజూరైనప్పటికీ, కొంతమంది లబ్ధిదారుల దరఖాస్తులు బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ గుర్తుచేశారు. బ్యాంకులు,శాఖలు సమన్వయం పెంచితే ఈ పెండెన్సీ త్వరగా అధిగమించవచ్చునని కలెక్టర్ స్పష్టం చేశారు.స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీ తక్కువగా ఉన్న గుండాల, మోత్కూర్, అడ్డగూడూర్, నారాయణపూర్ మండలాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు మైక్రో ఫైనాన్స్ రుణాలకు దూరంగా ఉండి, బ్యాంకుల ద్వారా సకాలంలో రుణాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం రవీందర్, జిల్లా చేనేత !! జౌళి శాఖ అధికారి శ్రీనివాస్, మెప్మా పీడీ రమేష్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ, ఆర్బీఐ ఏజీఎం లక్ష్మీ ౣ శ్రావ్య, నాబార్డ్ డీడీఎం రవీందర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం కమలాకర్ తో పాటు ప్రభుత్వ అధికారులు, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు



## పంట కోత ప్రయోగాలు కీలకం

### జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి

### డిజిటల్ విధానంలో పంటకోత ప్రయోగాలకు శిక్షణ

*భువనగిరి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

పంట కోతల దిగుబడి అంచనా కోసం పంట కోతల ప్రయోగం కీలకమని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంటకోత ప్రయోగాల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కేటాయించిన అధికారుల ద్వారా తప్పులు లేకుండా సక్రమంగా ప్రయోగాలు జరగాలని సూచించారు. సేకరించిన వివరాలను సమయానికి కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ గణాంక సేకరణ పద్ధతిలో సమర్పించాలనీ, ప్రాథమిక స్థాయి కార్యకర్తలు ప్రయోగాల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు.జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రమణ మాట్లాడుతూ పంటకోత ప్రయోగాల ద్వారా లభించిన సమాచారం రైతుల సమస్యలను అర్థం చేసుకోవడంలో, భవిష్యత్తులో తీసుకోవలసిన నిర్ణయాలకు మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణ, వ్యవసాయ విభాగ అధికారిణి నీలిమ,మండలప్రణాళికాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి

### గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన ఆర్డిఓ, డిసిపిలు

*బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

ప్రజలు ముఖ్యంగా యువత వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను



ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి డిసిపిలు ఆక్షాన్ష్ యాదవ్ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జనం కోసం ఏర్పాట్లు ను బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో డీజీలకు అనుమతులు లేవని తెలిపారు. యువకులు ప్రశాంత వాతావం౯ణంలో నిమజ్జన వేడుకలలో జరుపుకోవాలని అన్నారు. నిమజ్జన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీ ౣనారాయణ, ఏసీపీ రాహుల్ రెడ్డి ట్రాఫిక్ డిసిపి మనోహర్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సీఐ ఎం ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :*

భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తు ల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం భువనగిరి తహసిల్దార్




కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులో చేసుకున్న దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఎమ్మార్వో అంజిరెడ్డికి సూచించారు. అనంతరం మహిళా శక్తి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతులు.

### బారీగా నిలిచిన వాహనాలు.

### ట్రాఫిక్ కు అంతరాయం.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

యూరియా కష్టాలు ఇప్పట్లో తీరేది లేదనుకున్న రైతులు పోరుబాట పట్టారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని వందలాది మంది రైతులు తెల్లవారుజామునుండే ఆడ, మగ,పిల్ల, జల్లా తేడా లేకుండా యూరియా కొరకు స్థానిక పాక్స్ కార్యాలయం ముందు బారులు కడుతున్నారు. వచ్చిన ఒక లారీ సుమారు 222 యూరియా కట్టలను రైతుకు రెండేసి కట్టల చొప్పున అప్పజెప్పడంతో మిగిలిన రైతుల నిట్టూరు స్తూ వెను తిరుగుతున్నారు. దీంతో రైతులు దిక్కుతోచక బుధవారం కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై బైఠాయించి ప్లే కార్డు చేతబట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు రైతులు పొలాలు నాట్లు వేసి నెలరోజులు దాటినప్పటికీ ఇప్పటివరకు మొదటి డోస్ యూరియా వేయకపోవడంతో వరి చేను ఎదుగుదల లేకపోవడం పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలానికి రోజు అరకొర వస్తున్న యూరియా రైతుల అవసరాలకు సరిపడా లేకపోవడంతో మమ్ములను పట్టించుకునే నాధుడే లేడంటూ రైతులు పోరుబాట పట్టారు. ఆయకట్టు ఆయకట్టే తన ప్రాంతాల్లో వివిధ పంటలుసాగుచేసిన భూములకు సుమారు వెయ్యి టన్నుల యూరియా అవసరం కాక స్థానిక బాక్స్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు సుమారు 350 టన్నులు మాత్రమే సరఫరా చేసినట్లు తెలిపారు. రైతులు రోడ్డు ఎక్కి ధర్నా చేస్తున్నారని విషయం తెలిసిన ఎస్ఐ కైగూ రి నరేష్ ధర్నా దగ్గరికి చేరుకొని వ్యవసాయ అధికారులతో మాట్లాడి రైతులను శాంతింపజేసి విరమింప చేశారు. యూరియా కొరతపై తహశీ ల్దార్ గాజుల ప్రమీల ఏవో పార్వతి చౌహన్, ఎస్ఐ కైగూ రి నరేష్, సీఈవో కొరివి నర్సయ్యలతో సమీక్షి స్త ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియాను టోకెన్లతో రైతులకు అందించాలని, లైన్ లో నిలుచున్న వారికి టోకెన్లు జారీ చేయాలన్నారు. యూరియా పంపిణీ పై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం మార్క్ఫెడ్ ఇతర సంస్థల ద్వారా అందిస్తున్న యూరియా సొసైటీలకు 60!! , మిగిలిన రిటైల్ షాపులకు 40 శాతం కేటాయిస్తున్నప్పటికీ వాటితో రైతులు అవసరాలు తీరడం లేదన్నారు. కొన్ని కంపెనీల యాజమాన్యాలు రిటైల్ షాపులకు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు యూరియా లింకు పెట్టడంతో విధి లేని పరిస్థితుల్లో అవసరం లేకున్నా ఆ మందులను షాపుల యజమానులు తమకు అంట కడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల చెక్కు పంపిణీ

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

:భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో చేపల వేటకు వెల్లి ప్రమాదవశాత్తు వాగులో మృతి చెందిన తాజ్పూర్ గ్రామానికి చెందిన ఎస్.కె జహంగీర్ కుటుంభ సభ్యులను బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి ప్రభుత్వం నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**మోటకొండూర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అన్నారు. ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆలేటి ఉమేష్, మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొల్లూరు హరిబాబు, కో ఆర్డినేటర్ గువ్వ మహేష్‌లు బుధవారం యాదగిరిగుట్ట లో ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామక మైన నాయకులను బీర్ల ఐలయ్య శాలువాలతో



సన్మానం చేశారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వాళ్ళ పాత్ర,వాళ్ళ కృషి కృషి, పట్టుదల చాలా ఉన్నదాని అన్నారు కాంగ్రెస్ పార్టీ పోలోపే తానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని తెలిపారు. యువజన కాంగ్రెస్ లో మాకు పదవులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డికి,ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ కు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు,బాల్ద రామకృష్ణ కొల్లూరి యాదగిరి, సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్,కొరటి కంటి శ్రీధర్ గౌడ్ ,బాల్ద సిద్దులు, అశోక్, కార్తీక్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకంతో రైతుల జీవితాల్లో వెలుగు నింపిన ఉత్తమ్ దంపతులు

మొగలాయికోట మాజీ సర్పంచ్
లింగా రాఘవరెడ్డి

**అనంతగిరి సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:**

ఉన్నత ఆశయంతో రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకంతో ఎంతోమంది రైతుల జీవితా ల్లో వెలుగులు నింపినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లకు రైతుల పక్షాన మొగలాయికోట మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి ఓ ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. 54 కోట్ల వ్యయంతో మంగళవారం రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపనతో అనంతగిరి మండల అన్న దాతల కలల సహకారం అవుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తు, సంబురాలు చేసుకుంటున్నారనీ అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సంకల్పం, కృషిని అన్ని వర్గాలు పొగుడుతున్నాయనీ,



సంతోషంతో ఉత్తమ్ దంపతులకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో సుమారు 5000 ఎకరాలు,కోదాడ మండలంలోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5000 ఎకరాలు తీవ్రకరవు వచ్చిన పాలేరు వాగు నుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడం వెనక స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కృషి ఎంతో ఉందని అన్నారు. రైతుల పక్షాన ఉత్తమ్‌దంపతులు చేపట్టిన ఈ మహత్తర కార్యక్ర మాలతో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి శాంతినగర్ లిఫ్ట్ ని ప్రారంభించా న్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభు త్వంలో పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయడం లేదనే నెపంతో నిర్వీర్యం చేసి రైతుల ఉసురు పోసుకుందన్నారు. రైతులపక్షపాతి అపర భగీరథు డు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిరిగి అధికారం వచ్చిన వెంటనే సాగునీటి కష్టాలు తీర్చి రైతులు సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో రైతులు ఎన్నో ఏండ్లుగా పడుతున్న కష్టానికి రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకంతో ఫలితం దక్కుతుందన్నారు.

---

## వార్త కథనానికి స్పందించిన కాంగ్రెస్ నాయకులు

**అనంతగిరి ,సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**

వార్త దినపత్రిక కథనానికి కాంగ్రెస్ నాయకులు స్పందించారు. శిథిలమైన ఇండ్లు భయం గుప్పెట్లో ఎస్సీ కాలనీ వాసు గానే కథనాన్ని వార్త దినపత్రిక ఇటీవల ప్రచురించింది కాగా వార్త పత్రిక కథనానికి స్పందించిన కాంగ్రెస్ మండల నాయకులు బుధవారం మండల పరిధిలోని పాలవరం గ్రామంలో వల్ల ఎస్సీ కాలనీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్సి కాలనీ వాసుల ఇండ్లను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామకోట మాట్లాడుతూ స్థానిక మండల అధ్యక్షుడు ముసును శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి శిథిలమైన ఇండ్లను తొలగించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించే విధంగా చొరవ చూపుతామని ఎస్సీ కాలనీ వాసులకు వారు హామీ ఇచ్చారు. కాలనీలో ప్రతి ఒక్కరికి కొత్త ఇళ్లను



నిర్మించే బాధ్యత గ్రామ కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరగదని, ఇది పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. శిథిలమైన ఇండ్ల సమస్యలపై ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన వార్త దినపత్రికకు పాలవరం ఎస్సీ కాలని వాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

---

## నవరాత్రి ఉత్సవాల గణనాథునికి లక్ష పుష్పార్చన

**శ్రీ పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ**

**రాజాపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార:**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నెలకొల్పిన నవరాత్రి ఉత్సవాల గణనాథునికి బుధవారం లక్ష పుష్పార్చన సాంప్రదాయంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకటరామకృష్ణ ప్రసాద్‌శర్మ మంత్రోచ్ఛారణలు చేయగా, మహిళలు, పలువు రు సామూహిక గణపతి నామస్మరణతో లక్ష పుష్పార్చన చేశారు. గులాబీ, లిల్లీ, చామంతి, గన్నేరు, నందివర్ధనం, జాబిల్లి, తెల్లగన్నేరు, మందారం లతోపాటు అనేక రకాల అరుదైన పుష్పాలతో, సువాసన వెదజల్లే పువ్వులతో శ్రీ స్వామి వారికి పుష్పార్చన గావించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో సాంప్రదాయపాటలను పాడి స్వామివా రిని కొలిచారు. అనంతరం పల్లకి సేవ, నగర సంకీర్తన చేశారు. శ్రీ పుల్లూరు



అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పొన్నూరు ఉపేందర్ సూర్య కళ పుణ్య దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టగా ఆలయం నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. విగ్రహ దాత బెజగం నాగభూషణం రితిక దంపతులతోపాటు పలువురు దంపతులు అభిషేక పూజలో పాల్గొన్నారు.

---

## రోడ్డు వెడల్పు చేయాలని సిపిఐ ధర్నా, రాస్తారోకో

**రాజాపేట, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:**

రాజపేట మండలం పొట్టి మర్రి నుండి చల్లూరు చెరువు కట్ట రోడ్డు వెడల్పు చేయాలని సిపిఐనేతలు బుధవారం పాదయాత్ర చేసి ధర్నా చేశారు. అనంతరం గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కట్ట పోచమ్మ చెరువు కట్ట పైన ధర్నా, రాస్తారోకో చేశారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుల లింగం మాట్లాడుతూ పొట్టిమర్రి నుండి చల్లూరు కు పోయే కట్ట పోచమ్మ చెరువు దగ్గర రోడ్డు 12 ఫీట్లు ఉండడం, చెరువు ఉండడం వలన ఈ దారిలో ఒక బస్సు వస్తే ఎదురుగా వచ్చే వాహనాలకు దారి లేక పక్కకు పోయే క్రమంలో చెరువులో పడి ఎంతోమంది ప్రాణాలు పోయాయన్నారు. ఈ రోడ్డు వెడల్పు లేక ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందురోడ్డు వెడల్పు చేస్తానని ఓట్లు వేయించుకున్న నాయకులకు ఈ రోడ్డు కనబడతలేదా అని నిలదీశారు. పొట్టి మరి నుండి వీరారెడ్డిపల్లి చౌరస్తా వరకు డబల్ రోడ్డు చేసి బస్సు నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు మూలపోచయ మాట్లాడుతూ గజ్వేల్ నుండి బేగంపేట మీదుగా రాజపేట వరకు బస్సును పునరుద్దించాలని అట్లాగే జగదేపూర్ నుండి వీరారెడ్డిపల్లి మీదుగా చల్లూరు ఆలేరు వరకు బస్సు నడపాలనిప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోట మల్లేశం, వీరయ్య, రాములు, సిహెచ్ రామకృష్ణ,బి మహేందర్, బాలయ్య, మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దారుణ్యాన్ని పెంపొందిస్తాయి

**తుర్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**



క్రీడలు శారీరక దారుణ్యాన్ని పెంపొందిస్తాయని ఎంఈఓ వి. మాలతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని తెలంగాణ మోడల్ స్కూల్లో బుధవారం ఎస్‌జిఎఫ్ 69వ మండల స్థాయి క్రీడోత్స వాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడాకారుల్లో స్నేహభావం పెంపొందించి నాయకత్వ లక్షణాలను అలవరుస్తాయని అన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్లమానసికస్థైర్యం పెంపొందించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, మండల వ్యాయమ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, చంద్రమౌళి, కవిత, రామ్మోహన్, ధనలక్ష్మి, రమేష్ రెడ్డి, సంధ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వేతనాలు విడుదల చేయాలని ఔట్ సోర్సింగ్ సిబ్బంది డిమాండ్

**ఆలేరు, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త) :**



ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ మెడికల్, హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వక ఔట్ సోర్సింగ్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, సెక్యూరిటీ సిబ్బందికి కనీసం రూ.26 వేల వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆలేరు సీహెచ్‌సీ 30 పడకల ఆసుపత్రికి తగినంత సిబ్బంది నియామకం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుభాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి రఫీ మొద్దీన్, కోశాధికారి బిక్షపతి, వైస్ ప్రెసిడెంట్ గిరిబాబు, నర్సింగరావు, హరి నాయక్, స్వరూప, సత్యనారాయణ, సత్తమ్మ, ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నివారణపై దృష్టి సారించాలి

**చిలుకూరు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**



చిలుకూరు మండలంలోని గ్రామాలలో పారిశుద్ధ్య నివారణపై గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు 100 దృష్టి సారించాలని ఎంపీడీవో గిరిబాబు అన్నారు. బుధవారం చిలుకూరు మండలపరిషత్ కార్యాలయంలో గ్రామపం చాయతీ కార్యదర్శులపై గ్రామాల అభివృద్ధి ఎన్ఆర్ఇజిఎస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పారిశుద్ధ్య నివారణకు కార్యదర్శులు ప్రతిరోజు ఆయా గ్రామాల వార్డులలో తిరుగుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ నర్సరీ లలో మొక్కలను సమర్థవంతంగా నిర్వహించాలని మొక్కలను నాటాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు ఏపీవో నిర్మల ఈసీలు టి ఏ లు గ్రామపంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సింగారం ప్రధానోపాధ్యాయునికి గాయాలు

**రాజాపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవా**

రాజాపేట మండలం కాశ గూడెం సింగారం గ్రామాల మధ్య రాజన్న బండ సమీపంలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు నడుపుతున్న సింగారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లెక్కల రవీంద్రారెడ్డి కి గాయాలు కాగా, వాహనం తీవ్రంగా దెబ్బతినగా, ప్రమాదానికి కారకుడైన టాటా ఏసీ డ్రైవర్ పరారీ అయ్యాడు. వివరాల్లోకి వెళితే సింగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం అతను మరో ఇద్దరు ఉపాధ్యాయులతో కలిసి అతని కారు నెం. టీ. ఎస్. 07జి ఎల్ 1122 లో విధులకు హాజరు కావడానికి సింగారం ప్రభుత్వ పాఠశాలకు వెళ్తున్నాడు. మార్గమధ్యలో రాజాపేట మండలం జాల గ్రామ శివార్లలోని రాజన్న బండ దగ్గరకు ఉదయం 8:40 గంటలకు చేరుకున్నప్పుడు, టాటా ఏ/సి నెం. టీజీ 36టి 2844.

డ్రైవర్ వాహనం అతివేగంగా నిరక్ష్యంగా నడిపి ఎదురుగా ఉన్న లెక్కల రవీంద్ర రెడ్డి కారు పైకి దూసుకెళ్లాడు. ఫలితంగా





అతని కారు కుడి వైపు ముందు భాగం దెబ్బతిన్నది. అంతేకాకుండా అతని చేతి, ఛాతీపై మొద్దుబారిన గాయాలు అయ్యాయి. ఈ ఆక్సిడెంట్ పైన పిర్యాదు మేరకు రాజాపేట ఎస్ ఇ అనిల్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు. పరిస్థితిని గమనించిన ప్రమాదానికి కారకుడైన టాటా ఏసీ డ్రైవర్ హరి పరారీ అయ్యాడు. సింగారం ఉన్నత పాఠశాలలో చక్కగా విధులు నిర్వర్తిస్తున్న, సుమారు మూడు లక్షల రూపాయలకు పైగా సొంత డబ్బులతో పాఠశాల అభివృద్ధికి పిల్లలకు ఖర్చుచేసిన రవీంద్రారెడ్డి ప్రమాదానికి గురయ్యారని తెలిసిన వెంటనే సింగారం గ్రామమంతా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించిన డ్రైవర్ హరి భయపడి సింగారం గ్రామస్తులతో దేహశుద్ధి జరుగుతుందనే భయంతో వాహన యజమాని ఖదీర్ సూచన మేరకు సంఘటన స్థలం నుండి వెంటనే పరారీ అయ్యాడు. మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందము ఎంఈఓ చందా రమేష్ పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆందోళన చెందారు. డ్రైవర్ నిరక్ష్య డ్రైవింగ్ పై సింగారం గ్రామస్తులు తీవ్రంగా ఆగ్రహం చెందారు. డ్రైవర్ కు కఠినంగా శిక్ష పడాలని వాహన యజమానిపై కేసు నమోదు చేయాలని సింగారం గ్రామస్తులు డిమాండ్ చేశారు. పలువురు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్సై కి మోఖికంగా ఫిర్యాదు చేశారు.

# వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ

**తుర్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవా**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చెన్నరాజు లాస్య శ్రీనివాస్ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పోగుల మానస ప్రశాంత్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు సింగం అశోక్, దుడుక కరుణాకర్, గణేష్, మహేష్, గోనె భరత్, సందీప్, హరీష్, పంచద్దుల రాకేష్, రావుల రాము, గోర్ల విశ్వనాథం, చిన్నరాజు మధు ,సురేష్, మహేష్ మండలి భాను ప్రకాష్ ,పోతరాజు మహేందర్, హరీష్, బేజ్జనమైన సాయి చందర్ ,సంపత్ ,కలకొండ వెంకటాచారి, చిన్నరాజు మహేష్, నరసింహులు, కనుక మహేందర్ పాల్గొన్నారు



# పత్తికి ఎంఎస్‌పి క్వింటాకు రూ.10,075 ప్రకటించాలి

**దమ్మపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**

ముడిపత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలనే కేంద్ర ప్రభుత్వనిర్ణయం వెనక్కి తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) దమ్మపేటమండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ జీవో కాపీలను బుధవారం దగ్ధంచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్‌కెఎం నాయకులు, అఖిలభారతఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము,తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మీ నారాయణ, తెలంగాణ రాష్ట్రరైతు సంఘం నాయకులు సుంకిపాక ధర్మలు మాట్లాడుతూ పత్తికి ఎంఎస్‌పిక్వింటాకు రూ.10,075 చొప్పున ప్రకటించాలని, ఆత్మహత్య చేసుకున్న బాధితరైతు కుటుంబానికి రూ.25లక్షలు చొప్పున పరిహారంగా



ప్రకటించాలని, రైతులసంక్షేమానికి, వ్యవసాయ రంగానికి నష్టం చేసే ఫారెన్ ట్రేడ్ అగ్రిమెంట్(ఎఫ్‌టిఎ)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వంలో రోజుకు 31మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, కానీ గత 11 ఏళ్లుగా మోడీప్రభుత్వం రైతులకు ఎటువంటి రుణమాఫీ పథకాన్ని అందించలేదని పేర్కొన్నారు.కాని రూ.16.11 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాన్ని మాత్రం రద్దు చేశారనిఅన్నారు. 2014 నుండి నష్ట పరిహారాన్ని



వెంటనే రూ.25 లక్షలకు పెంచాలనిఎస్‌కెఎం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తోందన్నారు. ఈక్రమంలో ఈనెల 10వ తేదీన కొత్తగూడెం లో జరిగే జిల్లా సదస్సు జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, కురసంముత్యాలరావు, కేసరి వెంకటేష్, మురహరి రఘు, గంగాధర నాగమణి, జుంజునూరిముక్తేశ్వరి, జుంజునూరి నాగరాజు, రావుల శోభన్, బాబు,నక్క నాగమణి, ఎస్ కే


## వినాయక మండపం వద్ద అన్నప్రసాదం

**తుర్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవా**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చెన్నరాజు లాస్య శ్రీనివాస్ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పోగుల మానస ప్రశాంత్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు సింగం అశోక్, దుడుక కరుణాకర్, గణేష్, మహేష్, గోనె భరత్, సందీప్, హరీష్, పంచద్దుల రాకేష్, రావుల రాము, గోర్ల విశ్వనాథం, చిన్నరాజు మధు ,సురేష్, మహేష్ మండలి భాను ప్రకాష్ ,పోతరాజు మహేందర్, హరీష్, బేజ్జనమైన సాయి చందర్ ,సంపత్ ,కలకొండ వెంకటాచారి, చిన్నరాజు మహేష్, నరసింహులు, కనుక మహేందర్ పాల్గొన్నారు


## నిబంధనలు అతిక్రమిస్తే ఆటో సీజ్ ఎస్ఐ అజ్మీరా రమేష్

**కొండమల్లేపల్లి,3సెప్టెంబర్,ప్రభాతవార్త:**



పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళుతున్న ఆటోలపై కేసు నమోదు చేసి సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ అజ్మీర రమేష్ అన్నారు. బుధవారం వాహనీల తనిఖీలలో భాగంగా కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో పరిమితికి మించి ప్రయాణికులతో వెళుతున్న ఆటోను పట్టుకుని,ఆటో యజమానిపై కేసు నమోదు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలలించినట్లు ఎస్ఐ తెలిపారు.రోడ్డు నియమాలు పాటించకుండా,సరైన ధ్రువపత్రాలు లేని ఆటోలను సీజ్ చేయడంతోపాటు,యజమానిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని ధర్నా



**మర్రిగూడ,3సెప్టెంబర్,ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మర్రిగూడ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,అనంతరం తహసీల్దార్ నిర్మలాదేవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ మండలంలోని 18గ్రామ పంచాయతీలలో సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణం,దోమల నివారణకు చర్యలు,మెడికల్ క్యాంపులు నిర్వహించాలని,

పేదలకు వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి గ్రామానికి లింకురోడ్లు, గతంలో నడిచిన పల్లెవెలుగు బస్సుసౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుతుత్వం కొనుగోలు చేసిన స్థలం పాట్లు చేయడం జరిగిందని,వాటిని స్థలంలేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్‌చేశారు.భూభారతిలో ధరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలని,కొత్త పెన్షన్లు,మంచినీటి సమస్య,నూతన విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు కొట్టం యాదయ్య,సల్వోజు రామలింగాచారి,ఏరుకొండ రాఘవేంద్ర,సిరసవాడ ఎల్లయ్య,కొత్త వెంకటయ్య,యాదగిరిరెడ్డి, వెంకటయ్య,జిల్లా నరసింహ,వడ్డే మైసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలం బెండలపాడు లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులను, ప్రజాసంఘాలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మీడియం బాబురావు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ మీడియం బాబురావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులను, ప్రజాసంఘాల నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని తప్పుపట్టారు. ముఖ్యమంత్రి పర్యటన సిపిఎం పార్టీ స్వాగతించిందని జిల్లాలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావించి ప్రజా సమస్యలు వివరించడానికి అనుమతులు కోరితే నిరాకరించారని ఇది ఎక్కడ ప్రజాస్వామ్యమని నిలదీశారు. ప్రజా పాలన అని చెప్పుకునే ఈ ప్రభుత్వం ప్రజా సంఘాల హక్కులను ప్రభుత్వం కాలరాసిందన్నారు. సిపిఎం నాయకులు ఎస్ఎఫ్ఐ, సిఐటియు రైతు సంఘ, ప్రజా సంఘ నాయకులు అక్రమ అరెస్టులను ఖండించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బందారు రవికుమార్, అశ్వారావుపేట కార్యదర్శి సోడియం ప్రసాదు, కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, ములకలపల్లి కార్యదర్శి ముదిగొండ రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి నాయుడు, గౌరీ నాగేశ్వరరావు, దొడ్డ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంటల ను పరిశీలించిన విస్తరణ సంచాలకులు

భువనగిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్తప్రొఫెసర్

జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్‌కు చెందిన విస్తరణ సంచాలకులు డాక్టర్ యం. యాకాద్రి యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రంను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన ప్రథమ శ్రేణి ప్రదర్శనలను పరిశీలించారు.తదుపరి ఆయన వీరవెల్లి, కూనూరు గ్రామాల్లో వరి, ప్రత్తి పంటలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు, ముఖ్యంగా కంచి మల్లయ్యతో పాటు పలువురు రైతులతో మాట్లాడి, పంటల సాగులో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సవాళ్లు, అవసరాలను



తెలుసుకున్నారు.డాక్టర్ యాకాద్రి మాట్లాడుతూ, రైతుల సమస్యలు, పంటల స్థితిగతుల ఆధారంగా తగిన సూచనలు అందజేసి, కొత్త సాంకేతిక పద్ధతుల ద్వారా ఉత్పత్తి పెంచుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ డి. శ్రీలత, డాక్టర్ బి. అనిల్ కుమార్, నిపుణులు వేణు, రాజేశ్, అనుదీప్ పాల్గొన్నారు.

## అర్వపల్లి దేవాదాయ చైర్మన్ గారికీ జన్మదిన శుభాకాంక్షలు

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 03:(ప్రభాత వార్త



జాజిరెడ్డిగూడెం జిల్లా సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు అర్వపల్లి యోగానందస్వామి దేవాదాయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా అర్వపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మేకల రాంబాబు దంపతులు వారికి శాలువాతో సన్మానం చేశారు.

## రైల్వే నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

:యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి నుండి సికింద్రాబాద్ వరకు నూతనంగా నిర్మిస్తున్న ఎం ఎం టి ఎస్ రైల్ నిర్మాణ పనులను బుధవారం భువనగిరి యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి రైల్వే అధికారులతో మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన



వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## రామలింగ మరణించటం సిపిఐ పార్టీకి తీరని లోటు

చివ్వేంల, సెప్టెంబర్ 03 (ప్రభాత వార్త ఖమ్మం పాటి రామలింగం



మరణించడం సిపిఐ పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం చివ్వేంల మండలం కాసంపేట గ్రామంలో ఖమ్మం పాటి రామలింగం సంతాప సభలో పాల్గొని ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట ్లాడుతూ చిన్నతనం నుండి సిపిఐ పార్టీలో ఉంటూ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులుగా, పార్టీ గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు.సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కేవిఎల్ మాట్లాడుతూ రామలింగం పార్టీలో క్రియాశీలగా పనిచేస్తూ ఈ ప్రాంతంలో ఉద్యమాలు చేసిన ఘనత వారి కుటుంబానికి ఉన్నదని వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ నాయుడు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ,పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, అనంతల మల్లేశ్వరి, ఖమ్మం పార్టీ అంతయ్య, ఖమ్మం పార్టీ రాము, జి రాజారామ్ చిలక రాజు శీను, రేగటి లింగయ్య, ఎండి పాషా మహిళా నాయకురాలు, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, ఐతరాజు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం

మద్దిరాల/సెప్టెంబర్3:ప్రభాత వార్త:





మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో తెలుగు తల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాడు నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజలు యువకులు గణేష్ నిమజ్జనం లో పాల్గొని కోలాటం ఆటపాటలతో గణేశుని వీడుకోలు పలికారు. రంగు ఉపేందర్32వేల16రూపాయలకు గణేష్ యొక్క లడ్డు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు చిర్రా రామకృష్ణ గౌడ్ ఆకుల అశోక్ నల్లబైన సురేష్ కుమార్ అనంతుల మహేష్ దారా మోహన్ జగన్ మల్లెబోయిన వీరస్వామి రంగు మహేష్ ఆకుల సాయిలు తదితరులు

## పత్రికా ప్రకటజిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్

ప్రభాతవార్త సుబేదారి :

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు తేదీ: 06092025 రోజున ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ 202526 కొరకు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శ్రీ గుగులోతు అశోక్ కుమార్ గారు తెలియచేసినారు. హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు అందరు పాల్గొనవలసినదిగా కోరినారు. తేదీ: 06092025 రోజున హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు ఉదయం 08:00 గం. లకు మీ గుర్తింపు కార్డు వ ంరియు ప్రస్తుత సర్వీస్ ధ్రువీకరణ పత్రం లతో హాజరు కాగలరు. అథ్లెటిక్స్), బాస్కెట్ బాల్ , షటిల్ బాడ్మింటన్ క్రికెట్ , చెస్ ), క్యారమ్స్ ఫుట్ బాల్ (లీ), హాకీ , కబడ్డీ ), లాన్ టెన్నిస్ పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్), వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్, యోగా ఖోఖో మొదలగు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులు ఈనెల 9 మరియు 10 తేదీలలో వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, హాకీ క్రీడలకు సంబంధించిన వారు జింఖానా గ్రౌండ్స్ నందు, చెస్, క్యారమ్స్ క్రీడలకు సంబంధించిన వారు ఎల్బీ ఇండోర్ స్టేడియం నందు మరియు మిగతా క్రీడలకు సంబంధించిన వారందరూ లాల్ బహదూర్ స్టేడియం, హైదరాబాద్ నందు ఉదయం హాజరు కావలసి ఉంటుంది. వివరములకై శ్రీ శ్రీమన్నారాయణ అథ్లెటిక్స్ కోచ్ సెల్ నెం : 9441086556 న సంప్రదించగలరు.

## పెద్ద చెరువును పరిశీలించిన ఏసిపి

హసన్ పర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త.



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి పెద్ద చెరువును బుధవారం కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి పరిశీలించాడు. వినాయక నిమజ్జనానికి కావలసిన ఏర్పాట్లను స్థానిక సిఐ వట్టె చేరాలు, ఎస్సై దేవేందర్ లతో కలిసి పరిశీలించాడు. నగరంలోని ఏ ఏ ప్రాంతాల నుంచి వినాయక ప్రతిమలు వస్తాయో అడిగి తెలుసుకున్నాడు. వినాయక నిమజ్జనాన్ని తిలకించడానికి వచ్చే ప్రజలకు కావలసిన సౌకర్యాలను, విద్యుత్ దీపాలను, పనిచేసే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నాడు. శుక్రవారం అధికంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దానికి కావలసిన అన్ని ఏర్పాట్లను చూసుకోవాలని సీఐ కి సూచించాడు. నిమజ్జనం రోజు యువకులు భక్తిశ్రద్ధలతో, క్రమ పద్ధతిలో కార్యక్రమాలు నిర్వహించుకోవాలని అందుకు పోలీసుల సూచనలు పాటించాలని కోరాడు. మద్యం సేవించడం, డీజేలను ఉపయోగించడము వంటివి చేయకూడదని తెలిపాడు. సాధ్యమైనంతవరకు నిమజ్జనం రాత్రి 12 గంటల లోపు జరిగేటట్లు నిర్వాహకులు బాధ్యతలు తీసుకొని నిమజ్జన వేడుకను సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించాడు.

## గాంధీనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి హోమం

హసన్ పర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త.

హసన్ పర్తి: గాంధీనగర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతిన నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున తెల్లవారుజామున 4"గ" కు దహనం రమేష్ శర్మ అయ్య గారు ఆధ్వర్యంలో మహా గణపతి హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ అధ్యక్షులు దికొండ బిక్షపతి సుధారాణి, ఆరెల్లి వెంకటస్వామి జయప్రద, చెన్నూరి శ్రీనివాస్ శ్వేత, నల్ల కిరణ్ సోనీ, చెన్నూరి శ్రీకాంత్ జయలత, ఎలిగేటి వెంకటేశ్వర్లు కవిత, ఆరెల్లి నాగరాజు పావని, ఆడేపు చంద్రమోహన్ వరలక్ష్మి, చేరాల రవీందర్ సుజాత, ఆరెల్లి లక్ష్మణ్ జాహ్నవి, కుంభకర్ సాయి వైష్ణవి, మండల రాజేందర్ సంధ్యారాణి, వల్లూరి వెంకటేశ్వర్లు కవిత, శీలం రమేష్ స్వరూప, చేరాల ఉమామహేశ్వర పల్లవి దంపతులు,అఖిల్,భరత్ లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

